
# కుంభమేళాను తలపించిన వేములవాడ



2లో...

కరీంనగర్ వార్త



మంగళవారం 24, జనవరి 2023 | 16 పేజీలు

## సింగరేణిలో డైరెక్టర్ల ఎంపికకు

డైరెక్టర్ల రేసులో ఆ నలుగురు..?
27,28 రోజుల్లో ఇంటర్వ్యూలు..?

# కసరత్తు..?

2వపేజీలో...

**రామగిరి, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో నడుస్తున్న అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ. దేశ దేశాలకు వెలుగులనిస్తూ వేలమంది కార్మికుల ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షల మందికి ఉపాధినిస్తూ కోట్ల లాభాల్లో దూసుకుపోతోంది. అదే సింగరేణి సంస్థ ఈనెల 31-చివరి రోజుతో సంస్థలోని రెండు డైరెక్టర్ల పోస్టులు ఖాళీ కానున్నాయి. ఈక్రమంలో వాటిని అర్హులైన సీనియార్టీ లిస్టు ప్రకారం సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 11జీయంలను సంస్థ గుర్తించినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే వీరిలోంచి సంస్థ ఎవరెవరిని ఇంటర్వ్యూలకు పిలవాలని సంస్థ మారోమారు 11మంది జీయంల అర్హతల వివరాలు గోప్యంగా లోతుగా పరిశీలిస్తున్నట్లు, అదే విధంగా పరిశీలిన అనంతరం త్వరలో ఇంటర్వ్యూలను నిర్వహించడంకు కసరత్తును ప్రారంభించారని విశ్వసనీయ సమాచారం.






2 లో..


## నేడు కొండగట్టుకు
# పవన్ కళ్యాణ్



ప్రచార రథం వారాహికి పూజలు అంజన్నను దర్శించు కోనున్న జన సేనాని

**మల్యాల, ప్రభాత వార్త:** జనసేన అధినేత పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ నేడు ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి రానున్నారు. ఈమేరకు జనసేనని పర్యటన షెడ్యూల్ ఖరారు కావడంతో పాటు వారాహికి వాహన పూజల ఏర్పాట్లు చేస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హైదారాబాద్ నుండి నేరుగా కొండగట్టు కు ఉదయం 11 గంటలకు చేరుకుని శ్రీ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## బాసర గోదావరి నదీ తీరాన
# తీవ్ర విషాదం



2లో..

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యకేత్రం బాసర గోదావరి నది వద్ద తీవ్ర విషాదం చోటు చేసుకుంది. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ తల్లి తన ఇద్దరు పిల్లలతో కలిసి గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. నిజామాబాదు జిల్లాకు చెందిన గోల్ హనుమాన్ పెద్ద బజారుకు చెందిన మానస, బాలాదిత్య, భవ్యశ్రీలుగా పోలీసులు గుర్తించారు.

# ప్రజావాణి ఫిర్యాధులకు సత్వర పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార:** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులకు అదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై 23 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్వీకరించారు.

2వ పేజీలో..



## దేశంలో ఎక్కడా లేని పథకాలు
# రాష్ట్రంలోనే అమలవుతున్నాయి

- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రతి ఒక్కరు అండగా నిలవాలి
- మంత్రి గంగుల కమలాకర్

2వ పేజీలో..

**కరీంనగర్, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాలు తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతున్నాయని, ఆడబిడ్డ పెళ్ళికి లక్ష రూపాయల అర్థిక సహాయం అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.



# కుంభమేళాను తలపించిన వేములవాడ

**- రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు**

**- స్వామివారిని దర్శించుకున్న లక్షకు పైగా భక్తులు**

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయానికి సోమవారం వచ్చిన వేలాదిమంది భక్తులతో వేములవాడ కుంభమేళాను తలపించింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్ని కిక్కిరిసిపోయాయి. ఆలయ ప్రాంగణంలోని పార్కింగ్ ప్రదేశం అంతా వాహనాలతో నిండిపోయింది. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి కోడెమొక్కులు తలనీలాలు సమర్పించుకొని స్వామివారిని క్యూలైన్ల ద్వారా దర్శించుకున్నారు. భక్తుల దర్శనానికి క్యూలైన్ల ద్వారా దాదాపుగా 6 నుండి 8 గంటల సమయం పట్టింది. రాజన్న అనుబంధ ఆలయాలైన బద్దిపోచమ్మ, భీమేశ్వర నగరేశ్వర ఆలయాలు



భక్తులతో రద్దీగా కనిపించాయి. పట్టణంలోని ఆలయ పరిసరాల ప్రధాన రోడ్లన్నీ కూడా భక్తులతో నిండిపోయాయి. భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేశారు.





# నేడు కొండగట్టు కు పవన్ కళ్యాణ్

మొదటి పేజీ తరువాయి...

అనంతరం జనసేన అధినేత ప్రత్యేకించి ఏర్పాటు చేసుకున్న వారాహి వాహనంకు పూజలు జరపించనున్నారు. కొండగట్టు కార్యక్రమాలు పూర్తి చేసుకున్న అనంతరం కోడిమ్యాల మండలం పరిధీలోని నాచుపల్లి లో గల బృందావన్ రిసార్ట్‌లో తెలంగాణ ప్రాంతానికి చెందిన పలువురు నాయకులతో కలిసి రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించే వ్యూహాలు చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చిస్తారు. అక్కడి నుండి ఆయన 32 రోజుల నరసింహ ఆలయాల సందర్శన యాత్రను ప్రారంభిచేందుకు మొదట ధర్మపురి కి చేరుకుని శ్రీ నరసింహ స్వామిని దర్శించుకుని మిగిలిన 31 నరసింహ ఆలయాల సందర్శన ప్రారంభిస్తారు.

**పవన్ పర్యటనపై పోలీసుల భద్రత ఏర్పాట్లు..:** కాగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొండగట్టు ఆలయానికి రాక సందర్భంగా పెద్ద ఎత్తున ఆయన అభిమానులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జగిత్యాల డిఎస్పి ప్రకాష్, మల్యాల సిఐ రమణామూర్తి ఆధ్వర్యంలో కొండగట్టు ఆలయ పరిసరాలలో పోలీస్ బలగాలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు. కొండగట్టుకు



మంగళవారం భక్తులు కూడా అధిక సంఖ్యలో వచ్చేఅవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పోలీస్ అధికారులు సోమవారం కొండగట్టులో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పర్యటనకు సంబంధించిన భద్రత ఏర్పాట్లపై చర్చించారు.

# సింగరేణిలో డైరెక్టర్ల ఎంపికకు కసరత్తు..?

మొదటి పేజీ తరువాయి...

**డైరెక్టర్ల రేసులో ఆ నలుగురు.?**

సింగరేణి సర్థలో అంకిత భావంతో సంస్థ నిర్దేశించిన ఆదేశాలు పాటిస్తూ పనిచేస్తున్నారు పలువురు అధికారులు. అదే విధంగా సంస్థలో వివిధ ఏరియాల్లో జరిగిన ఏలాంటి అక్రమాల్లో, కుంభకోణాల్లో ఏలాంటి ఆరోపణలు లేకుండా సంస్థ అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్నారు పలువురు అధికారులు. అయితే సంస్థ డైరెక్టర్ల పోస్టులకు అర్హులైన అధికారుల సీనియార్టీ లీస్టు ప్రకారం సింగరేణి సంస్థలో 11జీయంలుండగా అందులోని కేవలం ఆ నలుగురు జీయంలే అన్ని అర్హతలు కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు సంస్థ కూడా ఆ నలుగురుకి అనుకూలంతో డైరెక్టర్ల రేసులో ఉన్నారని విశ్వసనీయ సమాచారం. అయితే ఇంకా మిగిలి ఉన్న వారం రోజుల్లో ఈ నలుగురిలో ఫైనల్‌గా మిగిలేదెవ్వరో.? ఎవరిని ఏ డైరెక్టర్ల పోస్టు వరించనున్నదో.? గతంలో ప్రచురించిన కథనంలోని పలు సందిగ్ధాలతో పాటు వారంలో ఏం.. జరుగనున్నాదో మారో రెండు మూడు రోజుల్లో మారో కథనంలో చూద్దాం.

**27,28 రోజుల్లో ఇంటర్వ్యూలు.?**

సంస్థలో ఖాళీ కానున్నా డైరెక్టర్ల పోస్టుల ఎంపికలో భాగంగా అర్హులైన సీనియార్టీ లీస్టు ప్రకారం సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 11జీయంలకు ఈనెల 27, లేదా 28న రెండు రోజుల్లో ఒక రోజు సింగరేణి భవన్ హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి నేతత్వంలో సింగరేణి సీఎండీ, కోల్‌ఇండియాలోని బొగ్గుశాఖ సెక్రటరీల కమీటీ సమక్షంలో ఇంటర్వ్యూ ఎంపికను పక్రియను కొనసాగించడంకు నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# దేశంలో ఎక్కడా లేని పథకాలు రాష్ట్రంలోనే అమలవుతున్నాయి

మొదటి పేజీ తరువాయి...

సోమవారం కరీంనగర్‌లోని ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను మంత్రి గంగుల కమలాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో పాలకులు ఏ రోజు కూడా తెలంగాణ పేదల సంక్షేమం కోసం ఆలోచన చేయలేదని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాతే సిఎం కెసిఆర్ పేదల బతుకులు మార్చాలన్న ఆలోచనతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. మరోసారి రాష్ట్ర ప్రజల్ని మభ్య పెట్టేందుకు ఆంధ్ర నాయకులు వస్తునానవరని వారి మాటలు నమ్మవద్దని ఒక్కసారి నమ్మితే భవిష్యత్తు తరాలు నష్టపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాల బాగు కోసం ఆడబిడ్డలందరూ కెసిఆర్‌ను అశీర్వదించాలని, ఆయనకు అండగా నిలువాలని కోరారు. తెలంగాణ రాకముందు రైతులు సాగునీటి కోసం, ఎరువుల, విద్యుత్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని ఆయన తెలిపారు. ప్రస్తుతం కెసిఆర్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్,రైతు బంధు కింద అర్ధిక సాయం అందించడంతో పాటు ఎరువులను సకాలంలో అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మరోసారి అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న సిఎం కెసిఆర్‌ను ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునిల్‌రావు, మార్కెట్ కమిటి చైర్మన్ రెడ్డవేణి మధు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్‌గౌడ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, కార్పోరేటర్లు గంట కళ్యాణి, కుర్ర తిరుపతి, గందె మాధవి, అయిలేందర్ యాదవ్, ఆర్ష కిరణ్మయి, ఆర్ష మల్లేశం, నాంపల్లి శ్రీనివాస్, గందె మహేష్, వాసాల రమేష్, మేచినేని అశోక్, కోల సంపత్, గంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాధులకు
# సత్వర పరిష్కారం చూపాలి

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతల నుండి ప్రజల ఎన్నో సమస్యల పరిష్కరం కొసం రావడం జరుగుతుందని అన్నారు. ఫిర్యాదులను సంబంధిత అధికారుల పరిష్కరం చేయాలని అన్నారు.భూ సమస్యలపై క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించాలని అన్నారు.ధరణి సమస్యలను బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్, ఖీమ్యానాయక్, డిఆర్‌వో శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాసర గోదావరి నదీ తీరాన తీవ్ర విషాదం



భర్త కొన్ని సంవత్సరాల క్రితం మృతిచెందడంతో మృతురాలు నిజామాబాద్‌ఓని ఓ షాపింగ్ మాల్‌లో పనిచేస్తు ఇద్దరు పిల్లని చదివాస్తూ జీవనం సాగిస్తుంది. భర్త మృతి చెందినప్పటి నుండి తన అన్న ఇంటి వద్ద పిల్లతో కలిసి ఉంటుంది. స్థానిక పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు జరుపుతున్నారు. మృతికి సంబందించి కారణాలు తెలియాల్సి ఉంది.

## ఆడపిల్లను రక్షిద్దాం
# ఆడపిల్లను చదివిద్దాం

**భీమదేవరపల్లి ప్రబాతవార్త జనవరి 23:**

జాతీయ బాలికల దినోత్సవం సంధర్భంగా సోమవారం మండలంలోని ఎంజిపిఎస్ ఐసిడిఎస్ సిడిపివో ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమ్రానికి ముఖ్య అతిదిగా బాలల సంక్షేమ సమితి సభ్యులు కె.దామోదర్ పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లలకు సమాజంలో పుస్తకాలతో పాటు సమాజంలో జరిగే అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరం అని అన్నారు. ఆడపిల్లలకు మగ పిల్లలకు సమాన హక్కులు ఉన్నట్టుగానే వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆడపిల్లలు అన్నిరంగాలో రానించడానికి సమిష్టి కృషి అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతి రెడ్డి, ప్రొటెక్షన్ అదికారి ఎస్.ప్రవీణ్ కుమార్, ఎంజిపి స్కూల్ ప్రిన్సిపాల్ ప్రపుల దేవి, ఐసిపిఎస్ సోషల్ వర్కర్ సనీత, ఐసిడిఎస్ సూపర్ వైజర్‌లు శిరీష, రేణుక, అంగన్‌వాడి టీచర్స్ శారద, కోమల, పద్మ, కమలాకర్, కుమారి పూర్ణిమ, ఉమ, శ్రీలత, రజిత, తిరుమల, అంకూసి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణమునకు భూమి ఆర్థిక సహాయం అందజేత

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిదిలోని మంగళపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం 12 గుంటల భూమిని ఐదు లక్షల రూపాయలు ద్వజ స్థంబంను విరాళంగా అందించారు. మంగళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసే శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన వెల్మ సురవ్వ, పెద్ద లచ్చిరెడ్డి, మామ వెంకటకృష్ణరెడ్డి జ్ఞాపకర్థం 12 గుంటల భూమిని ఐదు లక్షల రూపాయలనువిరాళంగా అందజేశారు. గుడి నిర్మాణం కోసం రాజారాంపల్లి గ్రామానికి చెందిన వన్నెల అరుణ-అంజన్ రెడ్డిలు



ద్వజస్థంబం విరాళం అందజేశారు. మంగళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించే శ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణం కోసం భూమి, ఐదు లక్షలు విరాళం అందజేసిన వెల్మ సురవ్వ ద్వజస్థంబం అందజేసిన అంజన్ రెడ్డి దంపతులకు మంగళపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఎనుగు రవీందర్ రెడ్డి, చొప్పదండి సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏనుగు స్వామి, ఎనుగు సుధాకర్ రెడ్డి, ఎనుగు దామోదర్ రెడ్డి, ఎనుగు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని నూతనంగ నిర్మిస్తున్న సాయిబాబా ప్రధాన ఆలయానికి వెదురుగట్ట గ్రామానికి చెందిన కీ.శే. అన్నాడి దినేష్ రెడ్డి జ్ఞాపకర్థం వారి తల్లిదండ్రులు అన్నాడి రాంరెడ్డి సరోజన దంపతులు ఆలయచైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డికి 51116 రూపాయలను విరాళముగా అందజేశారు. ఈ సందర్బంగా ఆలయ చైర్మెన్ మాట్లాడుతూ సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన మార్చి నెల 9వ తేది గురువారం నిర్ణయించడం జరిగిందని తేది 6,7,8,9 సోమ,మంగళ, బుధ, గురు వారం రోజులో కార్యక్రమం జరుగుతుందని ఆలయ నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగ ముందుకు వచ్చి విరాళాలు ఇస్తుండడం అభినందనియమని దాతలను కొనియాడారు. దాతల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు శరవెగంగా జరుగుతున్నాయని ట్రస్టు సభ్యులు ఆలయ నిర్మాణ పనులు పర్యవేక్షించి తమ వంతుగా మీ తరుఫున స్నేహితులు గాని, బంధువుల ద్వారా గాని ట్రస్టు సభ్యులని చెర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహక ట్రస్టు సభ్యులు దండె లింగయ్య, దూస రాము, అన్నాడి జగన్‌మోహన్‌రెడ్డి, పూజారి శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

## జయంతి తప్ప వర్ధంతి లేని స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ

### - మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సొమారపు సత్యనారాయణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

జయంతి తప్ప.. వర్ధంతి లేని స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సొమారపు



సత్యనారాయణ అన్నారు. బిజెపి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక శివాజీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో నేతాజి సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సొమారపు సత్యనారాయణ హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. దేశ స్వాతంత్రం కోసం ఒక ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసి స్వాతంత్రం సాధించడం కోసం నిస్వార్థంగా పోరాడిన మహావీరుడు నేతాజీ అని ఆయన కొనియాడారు. ప్రతీ ఒక్కరూ నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మాజీ జాతీయ కౌన్సెల్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్, నాయకులు బల్మూరి అమరేందర్ రావు, సొమారపు లావణ్య అరుణ్ కుమార్, దుబాసి మల్లేష్, రాచకొండ కోటేశ్వర్లు, కోదాటి ప్రవీణ్, పిడుగు క్రిష్ణ, మంచికట్ల బిక్షపతి, మాడ నారాయణ రెడ్డి, రాజు, దాసరి శ్రీనివాస్, పెండ్యాల రవి కుమార్, జనగామ సాగర్ తదితరులున్నారు.

## ఆడబిడ్డలకు సర్కార్ కానుక కళ్యాణ లక్ష్మి

### - చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

రామడుగు ప్రభాతవార్త:



పేదింటి ఆడబిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు అడబిడ్డలకు కొండంత ఆసరా అని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. సోమవారం మండలంలోని తిర్మలాపూర్ గుండి గ్రామాలకు చెందిన ఐదుగురు లబ్దిదారులకు 500580 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను నేరుగా ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని ప్రత్యేక తెలంగాణ రాష్టం ఏర్పడక ముందు ఆడపిల్లల పెళ్లి చేయాలంటే పేదవాళ్లు అప్పు చేసి పెళ్లి చేసేవారని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడబిడ్డలకు మేనమమగా మారి ఒక లక్ష నూటపదహారు రూపాయలను చెక్కుల రూపంలో నేరుగా అందిస్తున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా ఇవ్వలేదని ఆడబిడ్డల పెళ్లిళ్ల కొరకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు కళ్యాణ లక్ష్మి షాదీ ముభారక్ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. అనంతరం చిప్పకుర్తి గ్రామంలో ఇరైవ లక్షల తో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయితి భవనానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి సెంటర్‌ను తనికి చేసిన బిజేపి నాయకులు

రామడుగు ప్రభాతవార్త:




మండల కేంద్రంలోని అంగన్‌వాడి సెంటర్ 1 ను భారతీయ జనతపార్టీ గ్రామ శాఖ నాయకులు సోమవారం తనికి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సెంటర్‌ను ఏర్పాటు చేసినప్పటి నుండి నీటి సౌకర్యాన్ని కల్పించలేదని ప్రస్తుతం నీటి లేక అంగన్‌వాడి నిర్వాహకులు సెంటర్ తలుపులు సరిగా లేకపోవడం వల్ల ఎలుకలు దూరి నిత్యవసర వస్తువులను నాశనం చేస్తున్నాయని వెంటనే మరమ్మత్తులు చెపట్టాలని కోరారు. అంగన్‌వాడి సెంటర్‌లకు వచ్చే కేంద్ర నిధులను అధికారులు సక్రమంగా అమలు చేసి సెంటర్‌కు వచ్చేగర్భిణి స్త్రీలు పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు కారుపాకల అంజిబాబు, సింగసాని మల్లేశం, అనుపురం పర్శరాములు, బత్తిని లక్ష్మణ్, ఉత్తెం కార్తిక్ (కనుకయ్య) బత్తిని సాయికుమార్, గోనెపల్లి అఖిల్, నీలం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పందిళ్ళ గ్రామంలో జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం మండలంలోని పందిళ్ళ గ్రామానికి చెందిన రేవెల్లి మొండయ్య 40 గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యానికి గురై ఎన్నో మందులు వాడాడు. దీంతోపాటు అప్పులు కూడా కావడంతో సోమవారం తన ఇంటిలో పురుగుల మందు తాగాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు పురుగల మందు తాగిన మొండయ్యను కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృత్యువాత పడ్డాడు. మృతునికి ఇద్దరు కొడుకులతో పాటు భార్య,వదినమ్మ ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై రాజవర్ధన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కేసీఆర్ సేవాదళం గ్రామశాఖ అధ్యక్షుడిగా మెరుగు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలంల ధూలికట్ట గ్రామానికి చెందిన మెరుగు రాజును కేసీఆర్ సేవాదళం అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు ఆదేవాల మేరకు నియమించినట్లు మండల అధ్యక్షుడు బింగిరాజు తెలిపారు. కార్యదర్శిగా రంగు పర్శరాములు,ప్రధాన కార్య దర్శిగా రంగు నరేష్,కార్యవర్గ సభ్యులుగా ఇరువురాల రవి,సతీష్,మంద ఓదెలు, దేవ శంకరయ్య, దేవా,అనిల్,మాస్ రవి,మూతి సంతోష్, రాయనవేని సంపత్,మోతే రాజు కుమార్,రాయలవేని సతీష్‌ను నియమించినట్లు తెలిపారు.

## టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలికి వినతి అందించిన సింగరేణి యువ కార్మిక నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



యువ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన టిబిజికెఎస్ కార్యక్రమానికి హాజరైన యూనియన్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సింగరేణి యువ కార్మిక నాయకులు చెల్పూరి సతీష్, సాదుల సంతోష్ వినతి పత్రాన్ని అంద జేశారు. సిఎం కెసిఆర్ చొరవతో సింగరేణిలో సుమా రుగా 25వేల మంది యువ కార్మికులు నియ మితులై కంపెనీలో పని చేస్తున్నారని, వారి పిల్లల వైద్యానికి సంబంధించి అన్ని ఏరియా ఆసుపత్రుల్లో పిల్లలకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయాలని, పిల్లల డాక్టర్‌ను నియమించే విధంగా ఆదేశాలు ఇప్పించాలని కోరారు. అదేవిధంగా పిల్లల వైద్యానికి సంబంధించి హైదరాబాద్ రెయిన్‌బో ఆసుపత్రి, నిమ్స్ వైద్య విధాన పరిషత్ టారిఫ్‌లను సవరించి సూపర్ స్పెషాలిటీ, ఇతర పిల్లల ఆసుపత్రులను రిఫరల్ లిస్ట్‌లో చేర్చి, వారి వైద్యానికి అయ్యే ఖర్చు పూర్తి స్థాయిలో కంపెనీ భరించే విధంగా ఆదేశాలు ఇప్పించాలని కోరారు. అదేవిధంగా ఇంటర్నల్ ప్రమోషన్లకు సంబంధించి కంపెనీలోని ఖాళీలు ముఖ్యంగా క్లరికల్, జెఎంఇటి, ఇఅండ్ఎం, ఎస్అండ్‌పిసి ఖాళీలను 2023 ఐఇడి లెక్కల ప్రకారం భర్తీ చేసే విధంగా ఆదేశాలు ఇప్పించాలని కోరారు. వినతి అందించిన వారిలో రత్నాకర్ రెడ్డి, రత్నం అవినాష్, నరేష్ నేత, రవి యాదవ్, బొగ్గుల సాయిక్రిష్ణ, పరుశరాం, బొడ్డు రమేష్, సురేష్ నాయక్, హర్షవర్ధన్, రాకేష్, వశీకర్ణ కిరణ్, సూర్య నారాయణ, దుర్గం రవి తదితరులున్నారు.

# మరణం లేని మహనీయుడు సుభాష్ చంద్రబోస్

**-- నేతాజీ ఆశయం నేటి యువతకు స్ఫూర్తి దాయకం**
**-- సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**



*జమ్మికుంట, ప్రభాత వార్త:*
జననమే తప్ప మరణం లేని మహనీయుడు సుభాష్ సుభాష్ చంద్రబోస్ అని, జయంతి తప్ప వర్ధంతి లేని గొప్ప నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వాడలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి పద్మశాలి వాడలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాడి కౌశిక్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.... సుభాష్ చంద్రబోస్ జీవితం నేటి యువతకు ఆదర్శమని ఆయన అడుగుజాడల్లో నడిచి దేశం కోసం దేశ భక్తిని చాటుకున్న గొప్ప నాయకుడు అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు పాతకాల రమేష్, బొంగోని వీరన్న, టిఆర్ఎస్ నాయకులు ములుగు దిలీప్, మున్సిపల్ కమీషనర్ కె. సమ్మయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పొడేటి రామస్వామి, పద్మశాలి సంఘం నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీల సందర్శన

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణంలోని కేరళ హైస్కూల్‌లో 74వ గణతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న ఆటల పోటీలను కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎండి. అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కరచలనం సీనియర్ బాలుర, బాలికల ఆటలపోటీల్లో భాగంగా ఖోఖో ఆటను తిలకించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటూ క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయితో పాటూ జాతీయ స్థాయిలో క్రీడలు ఆడే విధంగా విద్యార్థులు ముందకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఎ.బారి, ప్రిన్సిపాల్ సెలీనా బారీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 3వ రోజు విజయవంతంగా కొనసాగుతున్న కంటి వెలుగు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*




తెలంగాణ రాష్ట్రప్రభుత్వం, సిఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు శిబిరం 3వ రోజు విజయవంతంగా కొనసాగింది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రెండు కంటి వెలుగు శిబిరాలలో సుమారుగా 272 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో దగ్గర చూపు సమస్యఉన్న వారికి 70 మందికి కళ్లద్దాలు అందజేశారు. డిస్క్రిప్షన్ అద్దాలు అవసరం ఉన్న 30 మందికి కళ్లద్దాల కొరకు నమోదు చేశారు. కంటి వెలుగు శిబిరం ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సంధ్యారాణి, శంకర్ రెడ్డి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, అరుణ, ఆప్తొమెట్రిస్ట్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*చందుర్తి, ప్రభాతవార్త :*
చందుర్తి మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం చందుర్తి మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు చందుర్తి ఎంపిడివో రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30 నిమిషాలకు ఎంపీపీ బైరగోని లావణ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో రవీందర్ కోరారు.

## కంటి వెలుగు దేశంలోనే బృహత్తరమైన కార్యక్రమం

*మల్యాల, ప్రభాత వార్త:*



అందత్వ నివారణకై ప్రజలందరికి కంటి చూపు మంద గించకుండా దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ కంటి వెలుగు కార్యక్ర మాన్ని చేపట్టడం అభినందనీ యమని, గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మల్యాల మండల జడ్‌పిటిసి రామ్‌మోహన్ రావు, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సుదర్శన్ అన్నారు. సోమవారం మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. పేదలందరికి కంటి పరీక్షలు జరిపి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న కార్యక్రమం బృహత్తరమైనదని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 205 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధ్యక్షులు జగగాం శ్రీనివాస్, ఓబులాపూర్ సర్పంచ్ పొన్నం సరోజ, మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి, నూకపల్లి విండో చైర్మన్ మధుసూదన్ రావు, నాయకులు పొన్నం మల్లేశం, భూపతితో పాటు వైద్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత ఆత్మార్పణం

*మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :*



పట్టణంలోని శ్రీకన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు భాస్కర్ శర్మ, బాలకృష్ణ శర్మ, కృష్ణ ప్రసాద్ శర్మచే పుణ్యాహవచనం, స్థాపితాదేవతార్చన, అభిషేకం, కుంకుమార్చన, చండిహోమం, పుర్ణాహుతి, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కోట సుమన్, కార్యదర్శి ముక్క పవన్, కోశాధికారి శ్రీనివాస్, ఆలయ అధ్యక్షుడు వెలుగందుల తిరుపతి, చిలమంతుల శివ, బండారి మారుతి, తదితరులు పాల్గొన్నారు.

*మల్లాపూర్‌లో...*
మండల కేం ద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా మహా చండీ హోమాన్ని వేద పండితులు వేదమంత్రోచ్చరణాల మధ్య సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శివరామ్ కిషన్ గుప్తా, మాజీ అధ్యక్షుడు శివ శ్రీనివాస్‌గుప్తా, డా.నరేందర్‌గుప్తా, సంఘ శ్రీనివాస్‌గుప్తా, కంటాల భూమయ్య, నూనె శ్రీనివాస్, గుప్తా, గాద మనోహర్ గుప్తా, పాలకుర్తి శేఖర్, మైలారపు నరేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*
మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్



జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విదేశీ నేలపై తొలి స్వతంత్ర భారత సైన్యాన్ని,తొలి స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన యోధుడాయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుంపల నర్సు రాజ నర్సయ్య, బాసయ్య, నర్సయ్య, రాములు, సాదేవ్, అంబేద్కర్,అంజయ్య,రాజేశం,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**డిఆర్‌డివో లక్ష్మీనారయణ**

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని జగిత్యాల డిఆర్‌డివో లక్ష్మీనారయణ అన్నారు. మండలంలోని బతికపల్లి గ్రామంలో మహిళలతో ఆర్థిక అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందడుగు సాధించాలన్నారు. చిన్న కుటీర పరిశ్రమలు ద్వారా జీవనోపాధి ఏర్పాటు చేసుకోవచ్చాన్నారు. ప్రభుత్వం వివిధ రంగాలలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో శిక్షణలు ఇచ్చి మార్కెటింగ్ కోసం ప్రోత్సాహం, చేయూత ఇస్తుందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పిఏ రాజేశ్వర్, సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, ఎంపిటీసీ సభ్యులు చింతకింది అనసూర్య, ఏపీయం సమత, సీసీలు స్వామి, తిరుపతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్ట మహోత్సవం

**-- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలు పూజలు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు వేద పండితులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

## వార్త క్యాలెండర్ అవిష్కరణ

సైదాపూర్, ప్రభాతవార్త :



వార్త దినపత్రిక నూతన 2023 క్యాలెండర్‌ను సైదాపూర్ వార్త విలేకరి నమిండ్ల రాజేశ్వర్‌రావు అధ్వర్యంలో సైదాపూర్ ఎంపిపి సారాబుడ్ల ప్రభాకర్‌రెడ్డి సోమవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వార్త దినపత్రిక ప్రజల పక్షాన నిలబడుతూ నిజాలను నిర్భయంగా ప్రజల మన్ననలను పొందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పద్మావతి, సైదాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు లింగమూర్తి, సర్పంచ్‌లు శిరీష - ముకుందరెడ్డి, కాయిత రాములు, సుమలత - అశోక్, రవీందర్‌రెడ్డి, ఎలాబోతారం ఉప సర్పంచ్ బాషబోయిన రవీందర్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి పరామర్శ

హుజూరాబాద్, ప్రభాతవార్త :



పట్టణంలో సాంబశివ థియేటర్ వద్ద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాపర్తి వినోద కుటుంబ సభ్యులను సోమవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి భర్త గంగాధర్, కుమార్తెలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి అర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కౌన్సిలర్ గనిశెట్టి ఉమామహేశ్వర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వద్లూరి విజయ్‌కుమార్, నాయకులు గందె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం యూత్ వైస్‌చైర్మెన్ బొమ్మెల శివ ఆధ్వర్యంలో మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామ వంజరి సంఘం సమక్షంలో వంజరి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి వంజరి సంఘ ఉపాధ్యక్షుడు ధాత్రిక భూమేశ్వర్, ముఖ్య సలహదారులు మటేరి లక్ష్మినారాయణ, సంఘ నాయకులు కనకట్టు ధర్మేంధర్, ధాత్రిక రాజరెడ్డి, లక్ష్మినారాయణ, మహిపాల్, ధాత్రిక రంజిత్, రాజన్న, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శన వలన విద్యార్థుల సృజనాత్మకత వెలువడుతుంది

-ఆర్డీఒ వినోద్‌కుమార్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

వైజ్ఞానిక ప్రదర్శన వలన విద్యార్థుల సృజనాత్మకత వెలువడుతుందని ఆర్డీఒ వినోద్‌కుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యంత ఘనంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీఒ వినోద్‌కుమార్, డిఎస్పి రవీంధర్‌రెడ్డిలు హాజరై మాట్లాడుతూ సమయాన్ని వృధా చేసుకోకుండా, విద్యార్థులు ఆలోచన శక్తిని పెంపొందించుకుంటారాని తెలిపారు. కళాశాల స్థాయిలో ఇంత పెద్ద స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించి నందుకు జిల్లా నోడల్ ఆధికారిగా నేను ఎంతో గర్వపడుతున్నాని ఇందుకు ప్రోత్సాహించిన ప్రిన్సిపాల్, ఉపన్యాసకులను, విద్యార్థులను జిల్లా నోడల్ ఆధికారి బొప్పరాతి నారాయణ అభినందించారు. ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలతో ప్రభుత్వ కళాశాలపై విద్యార్థుల్లో మంచి అవగాహన కలుగుతుందని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దీన్ని గమనించాలని ప్రైవేట్ కళాశాలల దుష్ప్రచారాల మోజులో పడవద్దని, రాబోయే కాలంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆధిక సంఖ్యలో ప్రభుత్వ కళాశాలలో చేరాలని తెలిపారు. విద్యార్థులు చేసిన కొన్ని



ప్రాజెక్టులు విద్యార్థుల ప్రతిభ పెద్దవారిని సైతం ఆలోచింపజేస్తున్నాయని ప్రిన్సిపాల్ సంఘ అధ్యక్షుడు రమేష్‌బాబు తెలిపారు. కళాశాల స్థాయిలో విద్యార్థుల శక్తి సామర్థ్యాలను అంచనా వేయుటకు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయని మున్సిపల్ వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్ రావు, ఎంపిపి మారూ సాయిరెడ్డిలు అభిప్రాయం వ్యక్తం చేశారు. డా.హెప్సిబా ప్రదర్శనలో వివిధ ఎగ్జిబిట్లను చూసి విద్యార్థులను అభి నందించారు. ఈమేరకు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో సుమారు 170 వివిధ ప్రాజెక్టులను విద్యార్థులు తయారు చేయగా వాటిని సందరి ్శంచుటకు పట్టణ చుట్టుపక్కల గ్రామాల నుండి 22 పాఠశాలల నుండి సుమారు పదవ తరగతి ప్రజ్ఞ పరీక్ష టాలెంట్ టెస్ట్‌లో 262 మంది విద్యార్థులు పాల్గొన్నారాని, 450 మంది విద్యార్థులు సందర్శించారాని తెలిపారు. ఎస్‌సిసి స్థాయిలో నిర్వహించిన టాలెంట్‌స్థాయిలో వేములకుర్తి జడ్పిటిసి పాఠశాలకు చెందిన విద్యా ర్థినిలు ఎన్.అనుష్క, బి.రచ నలు ప్రతిభ పరీక్షలు మొదటి, మూడవ స్థాయి బహుమతులు గెలు పొందగా, బండలింగాపూర్ నుండి ఎల్.రక్షిత ద్వితీయ బహుమతి పొందారు. కాగా పాఠశాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయులను, అతిథులను కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంఘ జిల్లా అధ్యక్షుడు కొక్కుల గంగాధర్, విశ్రాంత ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ, ప్రిన్సిపాల్‌లు అనంద సంజీవ్, రామకృష్ణ, శివ రామకృష్ణ, కార్తీక్, జిల్లా కాంట్రాక్ట్ ఉపన్యాసకుల సంగం అధ్యక్షుడు మాల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భాష పండితులకు పదోన్నతులు కల్పించాలి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



భాష పండితులకు పదోన్నతులు కల్పించాలని పండిత సంఘాల జెఎసి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పండిత సంఘాల జెఎసి పక్షాన జగిత్యాల జిల్లా విద్యాశాఖ ఆధికారికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే ఉపాధ్యాయ పదోన్నతులతో పాటే భాష పండితులకు పదోన్నతులు కల్పించాలని పండిత ఉమ్మడి ఐక్య వేదికతో ప్రభుత్వంను కోరుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి ఒకటి గౌరవ హైకోర్టు తుది తీర్పుకి లోబడి బాష పండితులకు పదోన్నతులు కల్పించాలని, రెండవది త్వరలో విడుదల కాబోయే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లోనే భాష పండితులకు కూడా పదోన్నతులు కల్పించి భాష పండితుల కుటుంబాల్లో ఆనందం నింపాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జిల్లా అధ్యక్షుడు ఏనుగందుల రాజేంద్రప్రసాద్, ఆర్‌యుపిపి తెలంగాణ జిల్లా అధ్యక్షుడు దండే రాజేంధర్, ప్రధాన కార్యదర్శి వెల్పుల స్వామి, ఎల్‌టిఎ జిల్లా అధ్యక్షుడు రంగ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు తులసి శ్రీనివాస్, నరేంధర్, భర్తల రాజగౌడ్, తెలుగు, హింది, ఉర్దూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ ఆర్థిక సహాయం

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శెకల్ల గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఠాగూర్ భీంసింగ్ కుటుంబానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేముల సుభాష్,గ్రామ శాఖ అధ్యక్షులు గాలిపల్లి వెంకన్న సానుభూతి తెలిపి,కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగ లేకపోవడంతో తమ వంతు సహాయంగా రూ.5 వేలు,నిత్యావసర సరుకులు అందజేశారు.వెంట బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ యువజన శాఖ అధ్యక్షులు నంది తిరుపతి,శ్రీహరి,కిరణ్,గంగాధర్,కిషన్,రాజేష్,మహేశ్వర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు గ్రామాల్లో తొలిపొద్దు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ రసమయి బాలకిషన్ మండలంలోని ఐదు గ్రామాల్లో ఉదయం పర్యటించారు. ఉదయం 6 నుంచి 11 గంటల వరకు మొగిళిపాలెం, పర్లపల్లి, నల్లగొండ, మక్తపల్లి, మహ్మాత్మనగర్ గ్రామాల్లో పర్యటించారు. ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళ హారతులతో నుదుట తిలకం దిద్దుతూ, తామే స్వయంగా అల్లిన దండలను రసమయి మెడలో వేస్తూ ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో సమస్యల గురించి తెలుసుకున్నారు. ప్రజలతో మాట్లాడుతూ... వృద్ధులను పలకరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇండ్లకు నేరుగా వెళ్ళి కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు అందించారు. సిఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, బిఆర్ఎస్ పార్టీ ఆవశ్యకతను తెలిపారు.

# ఏసిడి చార్జీలు రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

వెల్గటూర్,ప్రభాతవార్త :

పెంచిన విద్యుత్ చార్జీలు,అదనంగా వసూలు చేస్తున్న ఏసిడి చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెల్గటూర్ మండల కేంద్రంలో సోమవారం ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులపై ఏసిడి పేరిట ప్రతి 12 నెలల ఒకసారి బిల్లు మొత్తాన్ని లెక్కించి అదనంగా 3 నెలలకు సమానంగా డబ్బులు వసూలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఎప్పటికైనా పేద ప్రజలపై



ఏసిడి చార్జీల వసూలు నిలిపివేయాలని లేదంటే రాష్ట్ర ప్రభు త్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ మండల పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి, సంఘన బట్ల దినేష్, బుర్ర రాములు,వేముల సుభాష్, స్థానిక సర్పంచ్ మురళిగౌడ్,ఎంపిటిసిలు రంగు తిరుపతి, అనుమాల మంజూల,సింహారాజు ప్రసాద్, సందీప్‌రెడ్డి, గండ్ర శ్రీకాంత్‌రావు,పుదరి రమేష్, రాందేని మొగిలి,అప్పం తిరుపతి,గొల్ల తిరుపతి, ఆవుల వేణుగోపాల్,చిలుముల లక్ష్మణ్, వేముల రాజు,మేకల పోచయ్య,దుంపేట సత్యం, బాలసాని మల్లేష్, సింగతి తిరుపతి,మన్నే జితేంధర్, శ్రీనాథ్,కొత్త హరీష్,నల్లాల తిరుపతి, గుమ్ముల వెంకటేష్,బిర్లా తిరుపతి,బిసవేని హరీష్, మేకల సంతోష్,వినేంక శ్రీనివాస్,కుస లక్ష్మణ్, గాజుల వినయ్, దుర్గయ్య, శ్రీనివాస్, మహేష్, దవుల శశి,గుమ్ముల అజయ్,జూపాక ప్రవీణ్, సాయి, మల్లేష్,రాకేష్, రూపేష్, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# గ్రామాల అభివృద్ధి ధ్యేయం

**- ఎమ్మెల్యే దాసరి**

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

గ్రామల అభివృద్ధి ధ్యేయంగా లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. కాల్వశ్రీరా ంపూర్ మండలం పరిషత్ కార్యాల యంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ నూనెటి సంపత్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరై ప్రజాప్ర తినిధులు పలు సూచనలు చేశారు. ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటీసీలు ఆయా గ్రామ సమస్యలతో ఆయా శాఖ అధికారులను నిలదీశారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చిం చారు. మండల ప్రజలకు పెద్దదిక్కు అయినా ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిని 6 పడకల ఆసుపత్రిగా కుదించడంపై ప్రజాప్రతి నిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో గ్రామీణ సమైక్య సంఘం ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పెద్ద ఎత్తున కుంభకోణంపం జరిగిందని దీనిపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని పలువురు సర్పంచులు కోరారు. స్పందించిన మండల అధ్యక్షుడు నూనెటి సంపత్ కుంభకోణానికి బాధ్యులు ఎవరైనా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత సర్వసభ సమావేశంలో చేసిన తీర్మానాలు ఇప్పటికి కూడా అమలు కాలేదని అలాంటప్పుడు సర్వసభ్య సమావేశం నిర్వహించడం ఎందుకని పలువురు ప్రజా ప్రతినిధులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న మౌలిక వసతులను తీర్చడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు.గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ప్రభుత్వాసుపత్రి 30 పడకల ఆస్పత్రి ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఉన్న మౌలిక వసతులను సమకూర్చేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. మండలంలోని అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేస్తామన్నారు. త్వరలోనే స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టుకోవడానికి 3 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్నారన్నారు. దళిత బంధు అర్హులైన వారందరికీ విడుదల వారీగా అందరికి అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్,జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,తహసీల్దార్ అనుపమ,ఎంపీడీవో రామ్మోహన్‌చారి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,అధికారులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ జెండాలు, తోరణాలను తొలగించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

గడపగడపకు కాంగ్రెస్ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు



చేసిన జెండాలు, తోరణాలను దౌర్జన్యంగా తొలగించి, వాటిని రోడ్లపై, డ్రైనేజీల్లో పడేసి అవమానించిన మున్సిపల్ సిబ్బందిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని చేపట్టడంలో భాగంగా 1, 3వ వార్డు బంధంపల్లి, శాంతినగర్, ఇతర వార్డుల్లో అలంకరణ కోసం కాంగ్రెస్ పార్టీ జెండాలు, తోరణాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు చేపట్టిన ఈ పాదయాత్రతో ఆయనకు వస్తున్న ఆదరాభిమానాలను ఓర్వలేక స్థానిక ఎమ్మెల్యే కక్ష సాధింపు చర్యగా మున్సిపల్ సిబ్బందితో తమకు ఎలాంటి సమాచారం లేకుండానే తొలగించారని ఆరోపించారు. వెంటనే మున్సిపల్ సిబ్బందిపై చర్యలు తీసుకో వాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చ రించారు. వినతి అందించిన వారిలో నాయకులు భూషణవేణి సురేష్ గౌడ్, కౌన్సిలర్స్ భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, తాండూరి పుష్పకళ శ్రీమాన్, నెత్తెట్ల స్వరూప కుమార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, జగదీష్, గంగుల వెంకటేష్, వీరేశం, సునీల్ గౌడ్, తూముల మహేష్ తదితరు లున్నారు.

## జడ్పీహెచ్ఎస్‌లో చిత్రలేఖన పోటీలు

హొప్పరండి ప్రభాతవార్త:

పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటిలు నిర్వహించారు. ఇందులో చాలా ఉత్సాహంతో తనలో ఉన్న కళ నైపుణత్యంతో తన బావాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇ. కరుణ, ఆర్ట్ టీచర్ కె. చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

**కండ్లపల్లి సర్పంచ్ రమేష్**

బీర్‌పూర్,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం బీర్‌పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పర్వతం రమేష్ మాట్లాడుతూ కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శంగా సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టారని,ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమంలో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని,గ్రామ ప్రజలు అందరు కంటి వెలుగు కేంద్రానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రామడుగు శ్రీనివాస్,గ్రామ సెక్రటరీ సురేష్,వార్డు మెంబర్స్,ఆరోగ్యశాఖ వైద్యులు,క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డా.విజయ్,హెల్త్ సూపర్వైజర్ పి.కిషోర్, ఆప్టోమెట్రిస్ట్, ఫైర్డస్, ఎంఎల్‌హెచ్‌పి, మనీషా, ఎఎన్ఎంలు జయమని, దీవెన, ఆశవర్కర్లు, సంజీవరాణి, సరిత,ఉషా పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని వైశ్యభవన్‌లో శ్రీ వాసవి మాతా ఆలయంలో వాసవి మాతా ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.వాసవి మాతా ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని మార్కెట్‌లో శ్రీ వెంకటేశ్వరాలయం నుండి 108 గంగాలాల చక్కెరతో మహిళలు ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు.తదుపరి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు గావించిన అనంతరం భక్తులు వాసవి మాతా అమ్మవారికి 108 ఇత్తడి గంగాలాల చక్కెరతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.తదనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ,వాసవి మాతా ఆలయ చైర్మన్ అర్వపల్లి రాజేందర్,ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ బోనగిరి నరేష్,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలకు మోడల్ స్కూల్ అధ్యాపక బృందం ఔదార్యం

**అభినందించిన ఎస్సై దాస సుధాకర్**

చిగురుమామిడి, ప్రభాతవార్త



కమ్యునిటీ పోలీసింగ్‌లో భాగంగా చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయబోయే సీసీ కెమెరాల అవగాహన కార్యక్రమంలో భాగంగా ముల్కనూర్ మోడల్ స్కూల్ అధ్యాపకులు తమ పాఠశాల విద్యార్థుల రక్షణ కోసం మేము సైతం అంటూ ఔదార్యంతో ముందుకు వచ్చి సోమవారం రోజున సీసీ కెమెరాను ఎస్సై దాస సుధాకర్‌కు వితరణ చేశారు. సీసీ కెమెరాను అందించడం పట్ల ఎస్సై హర్షం వ్యక్తం చేసి అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులతో బాటు, యువజన సంఘాలు, దుకాణదారులు, ఇతర సంఘాల వారు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, ప్రతి ఒక్కరు సీసీ కెమెరాల ఏర్పాటు అవసరం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. భవిష్యత్‌లో చిగురుమామిడి మండలంలో సీసీలు లేని గ్రామం ఉండకూడదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె శ్రీనివాస్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, కానిస్టేబుల్ దూస రాజశేఖర్, అధ్యాక బృందం తదితరులు పాల్గొన్నారు.

## సోమన్న గుట్ట కింద అన్నదాన కార్యక్రమం

**-హాజరైన జువ్వాడి కృష్ణారావు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



భక్తుల కొంగుబంగారంగా కొలవబడుతున్న మల్లాపూర్ మండల కేంద్రంలోని సోమన్న గుట్ట కింద సోమేశ్వర స్వాములకు, భక్తులకు మల్లాపూర్ మాజీ జడ్పిటిసి ఎలాల జలపతిరెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్‌సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు హాజరై అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. కాగా ఆలయ కమిటీ సభ్యులు జువ్వాడి కృష్ణారావును శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పనులు పూర్తి చేస్తాం

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో ఐటీవలే నూతనంగా కొనుగోలు చేసిన వైకుంఠ రథం, విద్యుత్ దీపాలు బిగించే వాహనం, ల్యాడర్ వాహనాలను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. అదేవిధంగా అవుసుల బావి పునరుద్ధరణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ శివారు గ్రామాలతో కలుపుకొని నగర పంచాయతీ నుంచి పురపాలక సంఘం ఏర్పడిన తరువాత పెద్దపల్లి పట్టణ ప్రజలకు శానిటేషన్ కార్యక్రమాలన్ని సులువగా నిర్వర్తించే క్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సహకారంతో జనవరి 14 ఫైనాన్స్ ద్వారా 54లక్షల రూపాయలతో వాహనాలు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సనల్ దాసరి మమతా రెడ్డి, వైస్ చైర్ పర్సన్ సుల్తానా మోబిన్, అన్ని వార్డుల కౌన్సిలర్లు, కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ శివ ప్రసాద్, ఏఇ సతీష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

# సుభాష్ చంద్రబోస్ సేవలు మరువలేనివి

## - ఎఐఎఫ్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి

కరీంనగర్, ప్రభాతవార్త :

సుభాష్ చంద్రబోస్ గొప్ప మేధావి, మహనీయులని ఆయన సేవలు మరువలేనివని ఆల్ ఇండియా ఫ్యార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి పేర్కొన్నారు. సోమ వారం సుభాష్ చంద్రబోస్ జయంతి సంద ర్భంగా సుభాష్‌నగర్‌లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘననివా ళ్ళర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జెండా అవిష్కరించి వృద్ధ ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షుడిగా ఎన్నికైన గాంధీతో సిద్ధాంతపరమైన అభిప్రాయ బేధాల వలన ఆ పదవికి రాజీనామా చేశాడని ఆయన తెలిపారు. గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర సాధనకు సరిపోదని, పోరుబాట కూడా



ముఖ్యమని భావనతో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడని పేర్కొన్నారు. దేశం కోసం దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించబడ్డాడని, ఆయన త్యాగం మరువలేనిదని కొనియాడారు. 1939లో రెండ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయడానికి దీన్ని ఒక సువర్ణావకాశంగా భావించి యుద్ధం ప్రారంభం కాగానే ఆంగ్లేయులపై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశ్యంతో రష్యా, జర్మనీ, జపాన్ దేశాలలో పర్య టించారని తెలిపారు. జపాను సహా యంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సా హికులతో భారత సైన్యాన్ని ఏర్పాటు చేశాడని తెలిపారు. 1945 ఆగష్టు 18లో తైవాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో ఆయన మరణించాడని ప్రకటించినప్పటికి, అతను ప్రమాదం నుండి బయట పడి అజ్ఞాతంలోకి వెళ్ళాడని పలువురు నమ్ముతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి తేజ్ దీప్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, ఎఐఎస్‌బి జనరల్ సెక్రటరీ గవ్వ వంశీధర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పులిమాటి సంతోష్‌కుమార్, చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ పెద్దెల్లి శేఖర్, టియుసిసి జిల్లా అధ్యక్షుడు శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బెక్కంటి రమేష్, లింగమూర్తి, విజయ్, ప్రశాంత్, సిరిగిరి శ్రీధర్, రాజమణి, ప్రమోద్‌కుమార్, వనిత పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబోస్ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమ వారం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సుభాష్ నగర్‌లోని సుభాష్ విగ్రహానికి టిపిటిడిసి చైర్మన్ గూడూరి ప్రవీణ్ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పూలమాల వేసి ఘనమైన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా టిపిటిడిసి చైర్మన్ మాట్లాడుతూ నేతజీ సుభాష్ చంద్రబోష్ స్వతంత్ర పోరాటంలో సాయిధ పోరాటంలో ఆంగ్లేయులను భారత దేశం నుండి తరిమికొట్టి స్వతంత్రసాధించవచ్చని అన్నారు. భారతదేశానికి స్వతంత్ర సాధించాలని పోరాటం కోసం అజాద్ హింద ఫౌజు అనే ప్రత్యేమైన సైన్యం ఏర్పాటు చేసుకొని భారత దేశ స్వాతంత్ర కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోదుడు బోస్ అన్నారు. జన్మదిన్నాని పరాక్రమ



దివాస్ (శౌర్యదినోత్స వంగా) పాటించడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమ న్వయ సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డ నర్సయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, నాయకులు బొల్లి రాంమోహన్, మ్యాన రవి కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

-సమరస వేదిక ఆధ్వ ర్యంలో

సుభాష్ చంద్రబోస్ జయింతి వేడుకలు సోమవారం సమరస వేదిక అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమరస వేదిక కన్వినర్ శ్రీనివాస్ సుభాష్ విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు లగిశెట్టి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ అడెపు రవీందర్, రాజు, లక్ష్మీ నారయణ, గాజుల వేణు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘంలో పేరుకే పాకులాట ?

## సమస్యల పరిష్కరంను పట్టించుకోవడంలేదు..!

రామగిరి, జనవరి23, ప్రభాతవార్త

రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని గుర్తింపు సంఘంలోని పలువురు నాయకులు వారి పేరు కొరకే పనిచేస్తున్నారని, సమస్యల పరిష్కరంను మాత్రం పట్టించుకోవడంలేదని కార్మికుల్లోంచి, ఆ గుర్తింపు సంఘంలోని కొందరు నాయకుల్లోంచి గుసగుసలు వినిపి స్తున్నాయి. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలం లోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా లోని టీబీజికెఎస్‌లోని కొందరు నాయకులు పదవులు పొంది వారి పేరుకొరకు మాత్రమే పనిచేస్తున్నారే తప్ప, కార్మికుల సమస్యల పరిష్కార దశగా పని చేయడం లేదని పలువురు కార్మికుల్లోంచి, ఆ గుర్తింపు సంఘంలోని కొందరు నాయకుల్లోంచి రోజురోజుకు యూనియన్‌పై వ్యతిరేకతగా గుసగుసలు వినపడుతున్నాయి. దీనికి నిదర్శనమే కోల్‌కారిడాల్ రోడ్డుపై ఏర్పాడిన పలు గుంతలు, స్ప్రీడ్ బేకర్ల సమస్యలు, కోల్‌కారిడాల్ రోడ్డువేంట నిత్యం వెలగని ఎల్ఈడి లైట్లు, అదే విధంగా సెంటినరికాలనీ రాణిరుద్రమదేవి క్రీడా మైదానం నుంచి మొదలుకొని జెండా చౌరస్తా వరకు రోడ్డుపై అనేక గుంతలుగా అనేక బొందలు పడి పలువురు



ప్రమాదం భారీన పడుతున్నారని, అదే విధంగా రోడ్డుపై ఏర్పాడిన గుంతల్లోకెళ్లి అనేకమైన దుమ్ము వ్యాప్తిస్తోందని దీంతో నిత్యం కార్మికుల క్వార్టర్లలోకి, వివిధ షాపింగ్‌లోకి దుమ్ము చేరుతుందని కార్మికులు, గుర్తింపు సంఘంలోని పలువురు నాయకులు, షాపింగ్ నిర్వహుకులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తమైతుంది. ఈ దుమ్ముతో పలువురు శ్వాసకోశ వాధ్యులకుగురై అనార్యోగం పాలైతారని పలువురు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అయితే రాణిరుద్రమదేవి క్రీడా మైదానం నుంచి మొదలుకొని జెండా చౌరస్తా రోడ్డు గుంతల సమస్య పూర్తి బాధ్యత ప్రభు త్వంలోని ఆర్ అండ్ బి అధికారులదే అయి నప్పటికీ వారు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలో ఈప్రాంతం లో ఎక్కువగా సింగరేణి కార్మికులే ఉంటారని, ఈ దశగా సీఎస్ఆర్ నిధులు ఎక్కడికో తరలించడం కాకుండా అందులోకెళ్లి, లేకా ఇతరాత్ర నిధుల్లోంచి కొంత నిధులు కేటాయించి తాత్కాలికంగా రోడ్డును మరమత్తులు చేయించాలని పలువురు గుర్తింపు సంఘంలోని నాయకులు సోషల్ మీడియాలో (వాట్సాప్ గ్రూపుల్లో) సంస్థను కోరుతున్నారు. దీనిపై ఆర్జీ3 ఏరియా గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్యను వివరణకు సంప్రదించగా కార్మికుల సమస్యలపై నిరంతరంగా పనిచేస్తున్నామని అన్నారు. అందులో భాగంగా కార్మికుల సౌకార్యర్థం రాణి రుద్రమదేవి మైదానం అభివృద్ధని, అదే విధంగా జిమ్, సీఈఆర్ క్లబ్, జీయం కార్యలయంలో మహిళ సౌకార్యర్థం మరుగుదొడ్డి నిర్మాణంకు శంకుస్థాపనచేసినిన్నారు. అదే విధంగా కోల్‌కారిడాల్ రోడ్డుపై సమస్య తమదృష్టికి వచ్చిందని దీనిపై అధికా రులతో చర్చించావామని పదిరోజుల్లో పరిష్క రిస్తామని సింగరేణి అధికారుల హామీని ఇచ్చా రన్నారు. అదే విధంగా ఈరోడ్డును పూర్తిస్థాయిలో నిర్మించడంకు ప్రత్యేక నిధులకు సైతం పోరాడుతున్నామని ఆర్జీ3 ఏరియా గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య తెలిపారు.




# ఐకెపి హమాలి కార్మికుల కూలి రేటు ప్రభుత్వ చెల్లించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లాలోని ఐకెపి కార్మికుల కూలీ రేటు ప్రభుత్వమే చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయం ఎదుట సిఐటియు హమాలి వర్కర్ యూనియన్ జిల్లా కమిటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగమంటి ఎల్లరెడ్డి అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మూషం రమేష్ మాట్లాడుతూ హమాలి కార్మికుల కూలీ రేటు క్వింటాలకు 50 రుపాయలు ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. హమాలి కార్మికులకు వెల్ఫర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని, కార్మికులు సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రల నుండి వలస కార్మికులతో హమాలి పని చేయించి స్థానిక కార్మికుల ఉపాధి పోవడం జరుగుతుందని అన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు అందించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, యూనియన్ అధ్యక్షుడు రాములు, మోర అజయ్, రాజశేఖర్, మల్లేశం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆడపిల్లలకు వరం కళ్యాణ లక్ష్మీ

## - ఎమ్మెల్యే దాసరి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మీ వరంగా మారిందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కాల్వశ్రీరాంపూర్ ఎంపీడీవో కార్యాలయంలో 81 మంది లబ్ధిదారులకు 81,09,396 రూపాయల కళ్యాణలక్ష్మీ-షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. పేదల వెంటే కేసీఆర్ ఉంటాడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, ఎంపీపీ జూకంటి శిరీష-అనిల్, మండల పర్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నిదానపురం దేవయ్య, పిఏసీఎస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, ఎఎంసీ మాజీ చైర్మన్‌లు కొట్టే సుజాత-రవి, రామచంద్రారెడ్డి, మండల కో ఆప్షన్ ఇబ్రహీం, సర్పంచ్‌ల ఫోరం మండలా ధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఇరిగేషన్ ఈఈ, ఎంపిడివో, మండల అది కారులు, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదిత రులున్నారు.

# ఘనంగా జరిగిన సుభాష్ చంద్రబోస్ జయంతి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం దేశ స్వాతంత్ర్య సమరయధులు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని మండల అధ్యక్షుడు నూనెటి సంపత్‌యాదవ్ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి నిర్వహించి విగ్రహానికి పుష్పాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుర్రం మంగా, సదానందం, పాలక వర్గం తదితరులున్నారు.

# రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం

- నీళ్లు విడుదల చేయాలని రైతుల డిమాండ్
- క్రాప్ హాలీడే ప్రకటించి, సాగుచేయని భూములకు
- ఎకరానికి రూ.20 వేలు నష్టపరిహారం ఇవ్వాలి
- మత్స్యకార కుటుంబానికి రూ.1 లక్ష చొప్పున పరిహారం అందించాలి
- అధికారుల నిర్లక్ష్యం,నిర్మాణ జాప్యంతోనే ప్రాజెక్టు తెగిపోయింది
- నిర్మాణ జాప్యానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- రైతుల సంతకాల సేకరణ,సిఎంకు లేఖ పంపనున్నట్లు ఎమ్మెల్సీ వెల్లడి
- రైతుల మహాధర్నాకు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంఘీభావం

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యానికి కారణమైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోళ్లవాగు నిర్మాణంలో జాప్యాన్ని నిరసిస్తూ,రైతులతో కలిసి మహాధర్నా చేపట్టిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి.ఈ మహాధర్నాలో బీర్‌పూర్, నర్సింహులపల్లి, రేకులపల్లి, చెర్లపల్లి, మంగెల, కొల్వాయి, తాళ్లధర్మారం, తుంగూర్ గ్రామాల నుండి వందలాది మంది రైతులు బీర్‌పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నాకు తరలివచ్చి,ప్లకార్డులు పట్టుకొని రోడ్డుపై బైఠాయించారు. అరగుండాల ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించి,లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్దరించాలని,రోళ్లవాగు పనులు పూర్తి చేసి,నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### రోళ్లవాగు ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి : రైతుల డిమాండ్

అరగుండాల ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని,లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్దరించాలని,ఏసిడి చార్జీలు ఉపసంహరించాలని.జై జవాన్,జై కిసాన్,రైతుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు.ధర్నా విరమించాలని పోలీసులు కోరినా అధికారులు వచ్చేదాకా లేచేది లేదంటూ నీటి పారుదల శాఖ ఈఈ వచ్చే దాకా రైతులు భీష్మించుకుని కూర్చున్నారు.ఈనెల 29న నీళ్లు ఇస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం జాప్యంతో సాగు భూములు బీడువారాయని,పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.రోళ్లవాగు తెగిపోవడంతో కోట్లాది రూపాయల మత్స్య సంపద కొట్టుకుపోయి,ఉపాధి కోల్పోయిన,మత్సకారుల కుటుంబాలను ఆదుకునేందుకు ఆర్థికసాయం అందించాలని కోరారు.రోళ్లవాగు తెగిపోయి,వేలాది ఎకరాల్లో వేసిన ఇసుక మేటలు తొలగించేందుకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలంటూ రైతులు నినాదించారు.

### కెసిఆర్ పాలనలో రైతుల నిలువు దోపిడి : రైతులు

గోదావరి తీరప్రాంతాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్దరిస్తామని పేపర్ల ప్రకటనలకే పరిమితం అవుతున్నారని రైతులు ఆరోపించారు.అధికారుల నిర్లక్ష్యంతోనే





రోళ్లవాగు కట్ట తెగిందని,రూ.10 లక్షలతో గేట్లు ఏర్పాటు చేస్తే కట్ట తెగేది కాదని,ప్రాజెక్టు కట్ట మరమత్తుకు రూ.60 లక్షలు ఖర్చు అయ్యాయని,ప్రజాధనం వృధా చేస్తూ,రైతులను గోస పోసుకుంటున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు.కాంట్రాక్టర్లు,నాయకులు దోచుకునేందుకు రోళ్లవాగు అంచనాలు పెంచారని తీవ్రంగా విమర్శించారు.నీళ్లు ఇస్తామంటే నార్లు పోసుకున్నామని,నార్లు ముదిరిపోతున్నా నీళ్లు మాత్రం ఇవ్వడం లేదని,మంత్రి కొప్పుల ఈశ్వర్ బీర్‌పూర్ మండలంపై వివక్ష చూపుతున్నారని రైతులు విమర్శించారు.రైతుల సమస్యలు కోసం రైతు కూలీ ఉద్యమం ప్రారంభిస్తామని రైతులు ఉద్ఘాటించారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ధర్నాలో కూర్చున్నారు.ఈనెల 29న రోళ్లవాగు ప్రాజెక్టు నీరు విడుదల చేస్తామని రైతులకు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

### అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ..

కాంగ్రెస్ పాలనలో బీర్‌పూర్,ధర్మపురి మండలాలు 15 వేల ఎకరాలకు నీరందించామని గుర్తు చేశారు.సకాలంలో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఉంటే రోళ్లవాగు ప్రాజెక్టు తెగిపోయేదా..?వేలాది ఎకరాల్లో ఇసుక మేటలు వేసేవా...?ఇది మీ నిర్లక్ష్యం కాదా అంటూ నిలదీశారు.మానవ తప్పిదంతో వేలాది ఎకరాల్లో పంట పొలాలు కనుమరుగయ్యాయని,18 నెలల్లో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును రెండు సార్లు అంచనా వ్యయం పెంచి రూ.60 కోట్లు నుండి రూ.130 కోట్లకు పెంచారని ధ్వజమెత్తారు.ప్రాజెక్టు వ్యయం ఎక్కడైనా నూరు శాతం పెరుగుతుందా అని ప్రశ్నించారు.ప్రాజెక్టు నిర్మాణ జాప్యంతో తెగిపోయి వందలాది మెటార్లు కొట్టుకుపోయాయని,అరగుండాల ప్రాజెక్టు కొట్టుకుపోయి,కోట్లాది విలువైన మత్స్య సంపద కొట్టుకుపోయిందని,నీళ్లు ఇస్తామంటూ వాయిదాలు వేసుకుంటుపోతే రైతులు విసుగు చెంది ధర్నా చేపట్టారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.బీర్‌పూర్ మండలంలో రైతులు రూ.10 వేల ఎకరాల్లో పంట నష్టపోయారని,క్రాప్ హాలీడే ప్రకటించి,పంట సాగు చేయని రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులకు ఎకరానికి రూ.20 వేలు పరిహారం అందించాలని,మత్స్యకారుల కుటుంబానికి రూ.1 లక్ష పరిహారం అందించాలని రైతుల సంతకాలు సేకరించారు.ఈ మేరకు లేఖను సిఎం కెసిఆర్‌కు పంపనున్నట్లు జీవన్‌రెడ్డి తెలిపారు.అధికారులు ఈనెల 29 లోగా పంటపొలాలకు రోళ్లవాగు ప్రాజెక్టు నీరు విడుదల చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి సిఈ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, బీర్‌పూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుభాష్, ఎంపిపి మసర్తి రమేష్, జెడ్పిటిసి పాత రమేష్,వైస్ ఎంపిపి లక్ష్మణ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ నవీన్‌రావు, మాజీ జెడ్పిటిసి బుక్య సరళ,జితేందర్,కొండ్ర రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ధర్మపురికి చెందిన ఓ ఎన్ఆర్ఐ ఔదార్యం

- పేద విద్యార్థికి రూ.70 వేలు సాయం



**ధర్మపురి,ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు సాధించడమే కాకుండా ఇంజనీరింగ్‌లో సీటు సాధించి హాస్టల్ వసతి కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఓ పేద విద్యార్థికి అమెరికాలో స్థిరపడిన ధర్మపురికి చెందిన పనతుల శ్రీధర్ అనే ఎన్ఆర్ఐ రూ.70 వేలు సాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి... నిజామాబాద్‌కు చెందిన ఉత్తునూరు రోహిత్ హైదరాబాద్‌లోని గోకరాజు రంగరాజు ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రీ సీటు వచ్చినప్పటికీ హాస్టల్ వసతి కోసం నెలకు 6 వేలు చెల్లించాల్సి ఉంది. రోహిత్ తండ్రి గతంలో మరణించగా, తల్లి ప్రైవేటు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తుంది. తన చెల్లెతో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్నారు. కుటుంబ పోషణ భారం కాగా హాస్టల్ వసతి కోసం డబ్బులు చెల్లించడం భారంగా మారింది. ఒకదశలో చదువు ఆపేయాల్సిన పరిస్థితి ఏర్పడగా ధర్మపురికి చెందిన స్టూడెంట్ ఆడాప్షన్ ప్రోగ్రాం కన్వీనర్ గొల్లెపల్లి గణేష్ సోషల్ మీడియా ద్వారా రోహిత్ సమస్య తెలుసుకున్నాడు. స్టూడెంట్ ఆడాప్షన్ ప్రోగ్రాం ద్వారా దాతల సాయంతో నిరుపేద విద్యార్థులకు ఆర్థికసాయం అందిస్తుండగా సదరు రోహిత్‌కు సైతం సాయం అందించాలనే ఉద్దేశంతో అమెరికాలో ఉంటున్న శ్రీధర్‌కు గణేష్ సమస్యను వివరించారు. దాంతో శ్రీధర్ స్పందించి ఏడాదికి సంబంధించిన హాస్టల్ ఖర్చుల కోసం రూ.70 వేలు రోహిత్ బ్యాంకు ఖాతాకు పంపించారు. ఈ సందర్భంగా గణేష్‌తో పాటు స్టూడెంట్ ఆడాప్షన్ ప్రోగ్రాం సభ్యులు శ్రీధర్‌ను అభినందించగా రోహిత్ కృతజ్ఞతలు తెలిపాడు.

### ముందుగానే కొండగట్టుకు

## చేరనున్న జనసేన వారాహి



**మల్యాల, ప్రభాత వార్త:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొండగట్టు పర్యటన సందర్భంగా తాను ప్రత్యేకించి ఏర్పాటు చేసుకున్న ప్రచార రథం వారాహి వాహనం సోమవారం అర్ధరాత్రి వరకే కొండగట్టు కు రానున్నట్లు సమాచారం. మంగళవారం పవన్ కళ్యాణ్ ఉదయం హైదరాబాద్ నుండి బయలుదేరి 11 గంటల వరకు కొండగట్టు కు చేరకుని ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం అంజన్న సన్నిధిలో వాహన పూజ జరిపినందుకు ఏర్పాట్లు చేశారు. అయితే పవన్ రావడానికి ముందే వారాహిని కొండగట్టు అంజన్న క్షేత్రానికి ముందుగానే పంపించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది. కాగా వాహన పూజల స్థలంలోనే వారాహికి కూడా వాహన పూజ జరిపిందుకు అక్కడ సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు యంత్రాంగం కొండగట్టులో బందోబస్తును ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేశారు. ఈ మేరకు జగిత్యాల డిఎస్‌పి ప్రకాష్, మల్యాల సిఐ రమణామూర్తి, ఎస్ఐ చిరంజీవిలు, కొండగట్టులో ఏర్పాట్లను సోమవారం సాయంత్రం పరిశీలించారు.



## వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని 69 రోజుల ముందుగానే సాధించిన ఓసిపి 5

- సింగరేణి ఆర్జీ I జిఎం కల్వల నారాయణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆన్యువల్ ఆపరేషన్ ప్లాన్ ప్రకారంగా 2022-23 సంవత్సరానికి సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5కి నిర్దేశించిన 25లక్షల టన్ను బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 69 రోజుల ముందుగానే సాధించిందని ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ తెలిపారు. సోమవారం ప్రాజెక్ట్ సైట్ ఆఫీస్ వద్ద జిఎం కల్వల నారాయణ ప్రాజెక్ట్ ఉద్యోగులను, అధికారులను, యూనియన్ నాయకులను స్వయంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో ఉద్యోగులు, అధికారులు ముందుకు సాగాలని అన్నారు. అనంతరం సింగరేణి రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఉద్యోగులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఓఎఐ ఏరియా అధ్యక్షులు పి.శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్.వెంకటేశ్వర్ రావు, ప్రాజెక్ట్ మెనేజర్ గోవింద రావు, కాలరీ మెనేజర్ అనిల్ గబాలే, ఫిట్ సెక్రటరీ టిబిజికెఎస్ సదయ్య, జిఎం కమిటీ మెంబర్ జనగామ శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.



## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి కొప్పుల



**మంథని రూరల్ - ప్రభాతవార్త:** మంథని మండలంలో సోమవారం రాష్ట్ర సంక్షేమమంత్రి కొప్పుల ఈశ్వర్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మండలంలోని దుబ్బపల్లి గ్రామపంచాయితీ నూతన కార్యాలయంతో పాటు రచ్చపల్లి ఆర్అండ్ఆర్ కాలనిలోని నూతన గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ పాఠశాల, వాటర్‌ట్యాంకును ఆయన ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాతూ సింగరేణి అభివృద్ధి కోసం భూములు త్యాగం చేసి రచ్చపల్లి గ్రామ ప్రజలు వారికి నూతనంగా సింగరేణి కాలని నిర్మాణం చేసి ఇవ్వటం సంతోష కరమన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీ ఏర్పాటు జడ్పీ చైర్మన్ పుట్ట మధు, రచ్చపల్లి సర్పంచ్ కనవేన శ్రీనివాస్ కృషి అభినందనీయమన్నారు. జడ్పీచైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత గ్రామాల అభివృద్ధి కోసం అదేవిధంగా పునరావాస కాలనిల ఏర్పాటుకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సహకరించక పోయినను రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ సహాకారంతో పూర్తి చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కనవేన శ్రీనివాస్, ఎరవెల్లి నరేశ్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్‌నేత, ఎంపిపి కొండ శంకర్, రచ్చపల్లి ఎంపిటిసి మిర్యాల ప్రసాదరావు, జడ్పీటీసీ తగరం సుమలత, సింగరేణి డైరక్టర్ ఎస్. చంద్రశేఖర్, ఆర్జీ2 జిఎం వెంకటేశ్వర్‌రావు, సింగరేణి అధికారులు శ్రీనివాస్, రాధాకృష్ణ, నరేందర్, టిజిబికె నాయకులు రాజిరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని జాతీయ రహదారిపై గల నంది చౌరస్తా వద్ద నేతాజీ క్లబ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ మేరకు నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా ధనుంజయ్, గడ్డం మధులు మాట్లాడుతూ నేతాజీ స్వాతంత్ర్య పోరాటంలో చేసిన సేవలను కొనియాడారు. ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని, దేశ ప్రజలను గెరిల్లా పోరాటం వైపు ప్రజలను ఆకర్షితులను చేశారన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు పీసరి అశోక్, బొమ్మ రాజేశం, సుధాకర్, నాంద్, నాగేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

**ఏబీవీపీ ఆధ్వర్యంలో...:** ఏబీవీపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నంది చౌరస్తా వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి మాడవేని సునీల్ మాట్లాడుతూ భారతదేశం యొక్క అత్యంత ప్రియమైన, దిగ్గజ






స్వాతంత్ర్యసమరయోధుడు సుభాష్ చంద్రబోస్, తన ఉత్తేజమైన, ప్రేరణాత్మక ప్రసంగాలకు ప్రసిద్ధి చెందారన్నారు. 1944లోతన ఇండియన్ నేషనల్ ఆర్మీ సభ్యులను ఉద్దేశించి బర్మాలో నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛను ఇస్తున్నానని అనే ప్రసంగం దేశ ప్రజలకు ఎంతో ధైర్యాన్ని స్వతంత్ర పోరాటానికి ధైర్యాన్న ఇచ్చిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జీ పవన్, సంజీవ్, సాయిచందు, ప్రణయ్, మహాదేవ్, శివకుమార్, మాధవ్, వినయ్,సూరజ్, ప్రణయ్, మోహిత్ పాల్గొన్నారు.

**సీపీఐ ఆధ్వర్యంలో...:** స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేపట్టిన ఉద్యమాలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ జిల్లా నేత చెన్న విశ్వనాథం, ప్రజా సంఘా నేత పేట భాస్కర్ అన్నారు. సి.ప్రభాకర్ స్మారక గ్రంథం కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికిపూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సుతారి రాములు, రాస భూమయ్య, గోనె శంకర్, సౌజన్య, దీప, రాము, రహీం, సంతోష్, వంశీకృష్ణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఎసిడి చార్జీలను వెంటనే రద్దు చేయాలి

**- టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు**

**మల్లాపూర్- ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఎసిడీ చార్జీలను వెంటనే రద్దు చేయాలని టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ ఎసిడి చార్జీల పేరుతో ప్రభుత్వం మధ్య, పేద తరగతి ప్రజల నడ్డి విరుస్తుందని తెలిపారు. అసలే నిత్యావసర వస్తువుల రేట్లు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సిఎం కెసిఆర్ ఎసిడి చార్జీల పేరుతో నిలువు దోపిడి చేస్తున్నారాన్నారు. పోయిన సం.మే విద్యుత్ చార్జీలను పెంచిన ప్రభుత్వం మళ్ళీ ఇప్పుడు ఎసిడి చార్జీల పేరుతో డబ్బులు దండుకోవడం ఎంతవరకు సమంజసమని గ్రామాల్లో రెండు నెలలకు ఒకసారి వచ్చే బిల్లు ఇప్పుడు ప్రతినెల కరెంట్ బిల్లు కొట్టడం ప్రజలను దోచుకోవడమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2004 నుండి 2009వరకు ఒక్క సారి కూడ కరెంట్ బిల్లును పెంచలేదని పైగా రైతులకు 9గం.ల ఉచిత విద్యుత్ ఇచ్చిందని తెలిపారు. ఇటీవల ఖమ్మంలో బిఆర్ఎస్ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తే దేశం మొత్తం ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పిన సిఎం కెసిఆర్ రాష్ట్రంలో ఇప్పటి వరకు మూడు సార్లు ఉన్న మీ పార్టీ ఎందుకు మూడుసార్లు



కరెంట్ బిల్లును పెంచారాని ప్రశ్నించారు. ఇప్పటికైనా సిఎం కెసిఆర్ పేద, మధ్యతరగతి ప్రజల బాధలను అర్థం చేసుకుని విద్యుత్ ఎసిడి చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎలాల జలపతిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుండ్ర శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి2 సత్తమ్మ-మల్లయ్య, కోటగిరి ఆనంద్, సదానాందచారి, కోరుట్ల పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులు అమృతరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాని స్వంత ఇంటి కల నెరవేర్చే బాధ్యత బిఆర్ఎస్ ప్రభుత్వానిది

**- రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్**

**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేదవాని స్వంత ఇంటి కలను నెరవేర్చే భాధ్యత బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమం త్రి కెసిఆర్ తీసుకున్నాడని ప్రతి పేదవానికి రాబోయే రోజుల్లో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇచ్చే భాధ్యత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం సాయంత్రం మంథని పట్టణంలోని పోచమ్మవాడలో ఉన్న 74 డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఆయన జడ్పీచైర్మన్ పుట్ట మధుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం పేదవారి అభివృద్ధి కోసం ఆలోచిస్తాడని ఆయన నేతృత్వంలో మంథని నియోజకవర్గంలో పుట్ట మధు కూడ పేదవారి కోసమే ఆలోచిస్తాడని ఆయన అన్నారు. రాష్ట్రంలోని సంక్షేమపథకాలు నేడు ప్రతి ఇంటికి చేరుతున్నాయని అదేవిధంగా రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకురావటం జరుగుతుందన్నారు. రైతు బంధు, రైతు భీమా, పల్లెదవాఖానాలు, బస్తీదవఖానాలను ఏర్పాటు చేయటంతో పాటు పేదవారికి కంటివెలుగును ప్రసాదించే బృహత్తర పథకం కంటివెలుగును పేదవాని ముంగిటకు తీసుకవచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు.



**డబుల్‌బెడ్ రూం ఇండ్లలో అనర్హునికి ఇచ్చినట్లు నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా - జడ్పీచైర్మన్ పుట్ట మధు**

మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడలో పేదలకోసం నిర్మాణం చేసి ప్రారంభోత్సవం చేసుకున్న 74డబుల్ బెడ్ ఇండ్లలో ఒక్క అనర్హునికి ఇచ్చినట్లు కాంగ్రెస్ పార్టీవారు నిరూపిస్తే తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని జడ్పీచైర్మన్ పుట్ట మధు అన్నారు. గత నాలుగు సంవత్సరాలనుండి మంథనిలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పేదలకు అందించకుండా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అడ్డుపడుతున్నాడని ఆయన ఆరోపించారు. అదేవిధంగా నియోజకవర్గంలోజరిగే ప్రతి అభివృద్ధి పనిని అడ్డుకునే ప్రయత్నం ప్రోటోకాల్ పేరుతోచేస్తున్నాడని ఆయన అన్నారు. నేడు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల ప్రారంభోత్సవానికి తాహసీల్దార్, ఆర్డీవోను రానీయకుండా ఎమ్మెల్యే అడ్డుపడ్డాడని ఆయన అన్నారు. అభివృద్ధి చేసేది ఎవరు దానికి అడ్డుపడేది ఎవరు అనే విషయాన్ని ప్రజలు చర్చపెట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అధ్యక్షత వహించగా, పెద్దపల్లి ఎంపీ బొర్లకుంట వెంకటేశ్‌నేత, భూపాలపల్లి జడ్పీచైర్మన్ జక్కు శ్రీహర్షిణి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో అడ్వెంచరస్ పార్కు ప్రారంభం



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సోమవారం విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అడ్వెంచరస్ పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు విజయం సాధించాలనే ఉత్సాహం ఉంటుందని, వారి ప్రతిభను ప్రదర్శించాలనే కోరిక ఉంటుందని ఆయన తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను రాణించాలని పిలుపునిచ్చారు. విద్యతో పాటు వినోదాత్మక కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదే పద్ధతిని కొనసాగించాలనే ప్రధాన ఉద్దేశంతో, విద్యార్థులకు మరింత రోగ నిరోధక శక్తిని పెంపొందించే దిశగా ఈ పార్కును ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ పార్కులో కమాండో నెట్, రాక్ క్లైంబింగ్, కార్గో నెట్, 100 మీటర్ల అబ్‌స్టాకల్ కోర్సు, హెక్సాగన్ కోర్సు, టీం కోర్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముందు అసమర్థుడిగా నిలిచావు

**- నీ స్నేహితులపై పిడి యాక్ట్ పెట్టించావు**
**- నీ అనుచరులను జైలుకు పంపావు - నేను నిత్య విద్యార్థినీ.. మేధావిని కాదు**
**- ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు డబ్బులు ఇప్పించు - ప్రజలు ఇప్పటికే నిన్ను ఖబర్దార్ అన్నారు**
**- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రజలు ప్రజాస్వామ్య యుతంగా ఇచ్చిన అవకాశం చేజేతుల నాశనం చేసుకున్నావు... వచ్చిన అవకాశంలో నేను కూడా నాలుగు సంవత్సరాల పాటు నిన్ను ఏమీ అనలేదు... ప్రజలకు ఏమీ సమాధానం చెప్పుకుంటావు... ఇవి జిల్లా భాజాపా అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే, టిఎస్ మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ టిఆర్ఎస్-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై చేసిన గరం గరం వ్యాఖ్యలు. సోమవారం స్థానిక శివాజీనగర్‌లోని బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన చందర్‌కు సంబంధించి ఏ టూ జెడ్ మాట్లాడారు. తనపై ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగు సంవత్సరాల కాలంలో ఏనాడు నేను ఆయన గురించి మాట్లాడలేదు. ప్రజలు ఆయనను ఎమ్మెల్యే కావాలని ఇచ్చి తీర్పు తాను కూడా గౌరవించానని తెలిపారు. అయితే ఆయన పని ఆయన చేసుకోకుండా సమయం వచ్చిన ప్రతి సారి తనపై విరుచుకుపడ్డారని అన్నారు. ఇందులో భాగంగానే ఇటీవల తనపై అనవసరమైన ఆరోపణలు చేశారని, అసలు నీవు ఎమ్మెల్యేగా ఏమీ చేశావని, నీకు మోకాళ్లలో మెదడుందని, నీవు మేధావివా అని అనేక రకాలుగా మాట్లాడిన నేపథ్యంలో తాను ఈ అంశాలను ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. 39వ డివిజన్ విషయంలో ఏమీ అభివృద్ధి చేయలేదని అనడాన్ని ఆయన ఖండించారు. తాను ఎమ్మెల్యేగా ఆ డివిజన్‌కు 5 కోట్ల రూపాయలు మంజూరు చేయిస్తే ఇటీవల కేవలం 20లక్షల రూపాయలతో ఒక పని ప్రారంభించారని ఆయన తెలిపారు. ఇక ఆయన ఎమ్మెల్యేగా ఆయన స్నేహితులపై పిడి (ప్రివెన్షన్ డిటెన్షన్) యాక్టులు పెట్టించి ఉధంతాలు మరిచిపోలేదని, తాజాగా ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల కుంభ కోణంలో బాధితులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, అందులో ఒక బాధితుడు ముంజం హరీష్ మృతి చెంది కేసు నమోదు అయితే జైలుకు వెళ్లి నలుగురు నీ అనుచరులు కాదా అని కోరుకంటి చందర్‌ను సోమారపు సత్యనారాయణ ప్రశ్నించారు. ముందు వీలైనంత త్వరగా ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు వసూలు చేసిన డబ్బులు వాపస్ చెల్లించాలని, లేకుంటే చాలా ఇబ్బందుల్లో పడతావని ఆయన హెచ్చరించారు. ఇక తాను ఏనాడు మేధావనని చెప్పుకోలేదని, సమాజంలో తానొక విద్యార్థిని అందరిలా నిత్యం పరిశీలిస్తానని తెలిపారు. తనను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, అంతకు ముందు ఒకసారి మున్సిపల్ చైర్మన్‌గా ప్రజలు ఎన్నుకున్నారని, తనను సమర్థుడని ప్రజలు గుర్తించారని ఆయన తెలిపారు. సుదీర్ఘంగా జరిగిన విలేకరుల సమావేశంలో భాజాపా నాయకులు వడ్డేపల్లి రాంచందర్, సోమారపు లావణ్య అరుణ్ కుమార్, గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, దుబాసి మల్లేష్, రాచకొండ వెంకటేశ్వర్లు, పిడుగు క్రిష్ణ, మంచికట్ల బిక్షపతి, భారతి, కిషన్ రావు తదితరులున్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర సమరస్ఫూర్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వేములవాడ పట్టణంలో సుభాష్‌నగర్‌లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలు తెంచేందుకు ప్రాణా లొడ్డిన వీరపుత్రుడు చంద్రబోస్ అని అన్నారు. స్వతంత్ర పోరాట సమర సేనానిగా, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా జాతిని ముందుకు ఉరికించిన ధీశాలి, మాతృభూమి సేవలకు జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. వారి అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, చిలుక రమేష్, కనికరపు రాకేష్, కూర దేవయ్య, నాగుల రాము, వస్తాది కృష్ణ, నాగుల మహేష్, మల్లిపల్లి రాజు, సాబీర్, ఖమ్మం గణేష్, దూలం భూమేష్, లింగం యాదవ్, తాజ్, మెండే రాజు, వనపర్తి శంకర్ తదితరులు ఉన్నారు.



# మరణించిన రోజు లేని ఒకే ఒక వ్యక్తి సుభాష్ చంద్రబోస్



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నేతాజీ యూత్ అధ్యక్షుడు అక్కరాజు పర్శరాములు ఆధ్వర్యంలో పోతుగల్ గ్రామంలోని నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్ మాట్లాడుతూ జన్మించిన రోజే తప్ప మరణించిన రోజు లేని గొప్ప దేశ భక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని దేశం కోసం ఎంతటి వారితోనైన పోరాటం చేయడానికి సిద్ధపడిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కన్వీనర్ తోట ధర్మేందర్ మాట్లాడుతూ నేతాజీ సింగపూర్‌లో ఆజాది హిందూ ఫౌజ్‌ను ఏర్పాటు చేసి భారతదేశ సైన్యాన్ని విదేశంలో స్థాపించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధైర్యశాలి అని భారతదేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయని గొప్ప వీరుడని మీ రక్తం నాకు ఇవ్వండి మీకు స్వాతంత్ర్యం నేను అందిస్తానని స్ఫూర్తిని నింపిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోల కృష్ణ, చీకోటి మహేష్, కొండ భానుచందర్, బాలనర్సు, ఎంపీటీసీ బాలకిషన్, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వసాయి రైస్ మిల్లును ప్రారంభించిన టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని పద్మనగర్‌లో విశ్వసాయి రారైస్‌మిల్‌ను టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, పవర్ లూమ్, టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, ఎంపీపీ పడగల మానస, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాని రామలింగారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వసాయి రైస్‌మిల్ మంచి లాభాలు గడించాలని అతిథులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముదారి పోచయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, బిఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్, జిందం చక్రపాణి, వైద్య శివ ప్రసాద్, పడగల రాజు, రెడ్డి పర్శరాములు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# వరిపంట పొలాన్ని పరిశీలించిన వ్యవసాయ కళాశాల బృందం



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని రాళ్లపేట గ్రామంలో సిరిసిల్ల వ్యవసాయ కళాశాల దత్తత గ్రామమైన రాళ్లపేటలో వ్యవసాయ కళాశాల వారు వరిపంటను పరిశీలించారు. ఈ క్షేత్ర పర్యటనలో ప్రొఫెసర్ డా. భారతి రాళ్లపేట రైతులకు ప్రస్తుత పరిస్థితుల్లో వరిలో ఆశించే తెగుళ్ల మరియు వాటి యాజమాన్య పద్ధతులు వివరించారు. ప్రస్తుతం వరిలో మోగి పురుగు అంటే కాండం తొలుచు పురుగు ఎక్కువగా ఆశిస్తుందని, దాని నివారణకు రైతులు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు ఎకరానికి 8 కిలోలు వేసుకోవాలని డా. సతీష్ రైతులకు సూచించారు. అనంతరం పశుగ్రాస పంట అయిన హెడ్జ్ లూసర్న్ పంటను పరిశీలించారు. ఈ పర్యటనలో వ్యవసాయ కళాశాల సిరిసిల్ల, సహాయ అధ్యాపకులు డా. మాధవి, డా. సంపత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రప్రకాష్, రైతులు దశరథ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీ కొట్టిన కారు

**ఇద్దరి పరిస్థితి విషమం**

**రాయపర్తి, జనవరి 23, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామశివారులో ప్రమాధవశాత్తు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఢీకొట్టిన కారు ఇద్దరి పరిస్థితి విషమం విషయాన్ని తెలుసుకున్న స్థానికులు బాధితులను ఆసుపత్రికి తరలించారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్‌రెడ్డి



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ఇటీవల మరణించిన పార్వతి మల్లయ్య కుటుంబాన్ని సోమవారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, అర్బన్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఊరడి ప్రవీణ్, ఊరడి రాజిరెడ్డి, పార్వతి భూమేష్, వంకల రాజశేఖర్, దానపెల్లి రవీందర్, పార్వతి అంజయ్య, కట్ట ప్రవీణ్, పార్వతి రాములు, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# రుద్రంగిలో చోరీకి పాల్పడ్డ దొంగలు...

**- మూడున్నర తులాల బంగారం, 4 వేల నగదు అపహరణ**



**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రంలో దొంగలు భీభత్సం సృష్టించారు. ఇంట్లో ఎవరూలేని సమయంలో దూరి చోరీకి పాల్పడ్డారు. పోలీసులు బాధితుల కథనం ప్రకారం రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పుటుకపు మల్లారెడ్డి అనే వ్యక్తి ఇంట్లో గుర్తుతెలియని దుండగులు దూరి 3.5 తులాల బంగారం, 4 వేల రూపాయల నగదును అపహరించినట్లు బాధితులు తెలిపారు. మల్లారెడ్డి కుటుంబ సభ్యులు వారి బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉండగా వేరే గ్రామానికి వెళ్లినట్లు తెలిపారు. ఇట్టి విషయాన్ని గ్రహించిన దొంగలు ఎవరూలేని సమయాన్ని ఎంచుకొని మల్లారెడ్డి ఇంట్లోకి దూరి చోరీకి పాల్పడి ఉంటారని ఎస్ఐ ప్రభాకర్ అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# మన ఊరు మన బడిలో ఎంపిక

**కొడకండ్ల, జనవరి 23, ప్రభాతవార్త:** మండలంలోని లక్ష్మక్కపల్లి యుపిఎస్ పాఠశాల మన ఐరు మన బడిలో ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షానపాషా అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యుదీకరణ, కొత్త ఫర్నీచర్, గ్రీన్‌బోర్డు త్వరలో రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుస్కూరి శోభారాణి సంపత్‌రావు, ఎస్ఎంసి చైర్మన్ పన్మటింటి సోమయ్య, ఎంపిటిసి రామ్ కోటి నాయక్, నోడల్ ఆఫీసర్ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల సదుపాయాల కల్పనలో కంపెనీలు ముందుకు రావాలి

**-- ఎంపిపి**

వీణవంక, ప్రభాత వార్త:

ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాల కల్పనలలో బేయర్ లాంటి సంస్థలు ముందుండాలని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి అన్నారు. మండలంలోని పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని మరుగుదొడ్డు శిధిలావస్థలో ఉండగా విద్యార్థుల కు త్రాగు సరఫరా లేక పోవడాన్ని పరిశీలించి బేయర్ ఆర్గనైజర్ గ్రామ సర్పంచ్ పంజాల అనూష సతీష్ గౌడ్ బేయర్ కంపెనీ దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన కంపెనీ మరుగుదొడ్డ మరమ్మత్తులకు నీటి సౌకర్యాన్ని కల్పించడంతో వీటిని తిరిగి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయగా ఎంపిపి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన




సమావేశంలో ప్రభుత్వం కల్పించిన బేయర్ కంపెనీ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజాల అనూష సతీష్ గౌడ్, కంపెనీ ప్రతినిధులు సురేష్, అరుణ్, విజేందర్ రెడ్డి, సునీల్, మాథ్యూ, సతీష్, మల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బిక్షపతి, మునిగాల రాజు, అఖిల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 27న మండల సర్వసభ్య సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త.

ఈ నెల 27న ముత్తారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం ప్రారంభం అవుతుందని, సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## ప్రజా సంక్షేమమే నా ధ్యేయం

**-- వీణవంకలో పబ్లిక్ టాయిలెట్ కు సర్పంచ్ భూమి పూజ**

వీణవంక, ప్రభాత వార్త:



ప్రజా సంక్షేమమే నా ధ్యేయమని గ్రామ సర్పంచ్ నీల కుమార్ అన్నారు. సోమవారం వీణవంక మండల కేంద్రంలో సర్పంచ్ స్వంత ఖర్చులతో మరుగు దొడ్లు నిర్మిచడం అభినందనీయమని వైస్ ఎంపిపి వీణవంక గ్రామ సర్పంచ్ నీల కుమార్ తన స్వంత ఖర్చుతో ప్రజా మరుగు దొడ్లు నిర్మించడం అభినందనీయం అని వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రానికి వచ్చి వెళ్ళే మహిళా ప్రయాణికుల సౌకర్యార్థం గత పాలకులు ఎవ్వరూ పట్టించుకోకోపోవడంతో తన సర్పంచ్ కుమార్ ఈ నిర్ణయం తీసుకుని సోమవారం వీణవంక మండల కేంద్రంలోని యూత్ క్లబ్ సమీపంలో వైస్ ఎంపిపి పంచాయతీ పాలకవర్గంతో భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ భాను చందర్, వార్డు సభ్యులు క్రాంతి, రెడ్డి రాజుల రమేష్, వెంకట రమణ, మధు, చైతన్య, హుస్సేన్, సురేష్, శంకర్, యాసిన్,పున్నం చందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని నేతాజీ విగ్రహానికి బిజెపి నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ జయంతి తప్ప వర్ధంతి లేని ఏకైన స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రమోద్ రావు, తూముల శ్రీనివాస్ పటేల్, మోలుగూరి రాజవీరు, మోర మనోహర్, సయ్యద్ ఫాయజ్, లింగంపల్లి కరుణాకర్, బాలసాని సతీష్, వునుకొండ తిరుపతి, వునుకొండ భూమయ్య, ఐద తిరుపతి, కల్వల శ్రీనివాస్, వేల్పుల రమేష్, మోసంపల్లి శ్రీధర్, నాయిని శ్రీనివాస్ రెడ్డి, బండి రాజేష్, గాదె రాజేష్, మేకల సతీష్, పెంచాల మల్లయ్య, మన్నన్ తదితరులున్నారు.

## ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోండి

ముత్తారం, ప్రభాతవార్త.

తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష 2023 కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు నేటి నుంచి స్వీకరించడం జరుగుతుందని దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వీఎస్‌వి రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో 100 సీట్ల భర్తీతోపాటు 7, 8, 9, 10 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం అర్హత గల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షలో మెరిట్ ఆధారంగా భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త :



స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలను చందుర్తి మండలం మల్యాల గ్రామంలో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య, రాములు, మల్యాల దేవయ్య, ప్రశాంత్, మల్లేశం, సాయికృష్ణ, ముఖేష్, లోకోజీ సతీష్ పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త :



భారత స్వాతంత్ర సమరయోధుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ స్వతంత్ర ఉద్యమంలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాకేష్, మర్రిగడ్డ ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, చందుర్తి ఉపసర్పంచ్ చిర్రం తిరుపతి, నాయకులు సిరికొండ శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్, లోకోజు సతీష్, గంగరాజు, మహేందర్‌రెడ్డి, బాలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**- నిజాలను నిర్భయంగా ప్రచూరించాలి**

**- ఎసిపి సాదుల సారంగపాణి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, నిజాలను నిర్భయంగా ప్రచూరించాలని పెద్దపల్లి ఎసిపి సారంగపాణి అన్నారు. సోమవారం పెద్దపల్లి ఎసిపి కార్యాలయంలో వార్త స్టాఫ్ రిపోర్టర్ ఆరెల్లి మల్లేష్‌తో కలిసి వార్త తెలుగు జాతీయ దినపత్రిక 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎసిపి సాదుల సారంగపాణి మాట్లాడుతూ ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రజల మన్ననలను పొందుకోవాలని అన్నారు. అదేవిధంగా వార్త జాతీయ దినపత్రికను పాఠకులు ఆదరించేలా విశ్లేషకమైన వార్తలు ప్రచూరించాలని, వార్త దినపత్రికకు పూర్వ వైభవం తీసుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిఐ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మనోహర్‌రెడ్డి

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన ఎగుమామిడి సత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని సోమవారం వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మనోహర్‌రెడ్డి వెంట నాయకులు దారం బాల్‌రెడ్డి, కత్తి రాజు, దయ్యాల ప్రశాంత్, అనిల్ ఉన్నారు.

## స్పోర్ట్స్ కిట్లు అందజేత

చొప్పదండి ప్రభాతవార్త:




స్వామి వివేకానంద జయంతి వివేకానంద క్లబ్ 6000 రూపాయల విలువ గల స్పోర్ట్స్ కిట్టు వివేకానంద యూత్‌క్లబ్ అద్యక్షులు దూస రాము రుక్మాపూర్ ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్ మూర్తి ద్వారా పిల్లలకు వివేకానంద యూత్ క్లబ్ అద్యక్షులు దూస రాము అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దండె శ్రీనివాస్, కోశాధికారి సిరిపురం తిరుపతి, ప్రభుత్వ పథకాల కమిటి మెంబర్ మంచాల మోహన్, ఎబివిపి నాయకులు చల్లా అనూష్, తాడూరి శివ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

**- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రేఖానాయక్**



*ఖానాపూర్, ప్రభాతవార్త :*
ఖానాపూర్ మండలంలోని గోడలపంపు గ్రామ ఉప సర్పంచ్, ఇతర పార్టీలకు చెందిన 100 మంది నాయకులు, గ్రామ పెద్దలు ఏకధాటిగా నేడు ఎమ్మెల్యే అజ్మీరా రేఖశ్యామ్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే రేఖానాయక్ పార్టీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగుతుందని అన్నారు. నేడు ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ ఫలం దక్కుతుందని, బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాల పార్టీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు దేశం మొత్తం ఆకర్షితులై తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేఖా నాయక్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ఎమ్మెల్యే వెంట నడవడానికి బయలుదేరాం అని పార్టీలో చేరిన పలువురు నాయకులు అన్నారు.

# వసంత పంచమికి బాసర సరస్వతి క్షేత్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి

**- బాసర ఆలయ అధికారుల వెల్లడి**



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
భారతదేశంలోనే రెండవ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో వసంత పంచమి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ అధికారులు, ఈవో విజయరామారావు పేర్కొన్నారు. సోమవారం రోజు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాఆరు. ప్రతీ సంవత్సరం బాసర క్షేత్రంలో ప్రతీయేట వసంతి పంచమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయని అన్నారు. ఈ వేడుకులకు ప్రత్యేకంగా పార్కింగ్, అన్నిసౌకర్యాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అధికారులు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుచేసి మంచినీరు, పిల్లలకు పాలు, బిస్కెట్‌లు, పండ్లు అందించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశామన్నారు. మొదటి రోజు 24వ తేది సరస్వతి ఆలయంలో వేకువజామున మంగళవాయిద్య సేవ, సుప్రభాత సేవలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని అన్నారు. ఉత్సవ సంకల్పము, గణపతిపూజ, పుణ్య హవచనము, అగ్నిస్థాపన, మండ పారాధన, అనంతరం నవచండీ సహిత మహా విద్యాహోమం, తదితర పూజలు నిర్వహించబడుతాయన్నారు. వసంత పంచమి 26వ తేది ఉదయం 7 గంటలకు తెల్లవారుజామున మంగళవాయిద్యసేవ, గురు ప్రార్థన, , గణపతిపూజ , అభిషేకం కార్య క్రమాలు నిర్వహించి ఉ.3గంటలకు తెల్లవారు జా ము నుంచే అక్షరాభ్యాసానికి భక్తులను అను మతిస్తారన్నారు. ముఖ్య అతిథులుగా ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. తీర్థ ప్రసాద వితరణ ఆలయ అధికారులు, వైదికలు కలిసి వసంత పంచమి ఉత్సవాలను పరిసమాప్తి చేస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో ముదిరాజ్ మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

**- ముదిరాజ్ మహాసభ నేతల డిమాండ్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
ముదిరాజ్‌లకు మత్స్యకార సభ్యత్వంలో పాటు వివిధ నదులలో చేపలు పట్టుకునేందుకు లైసెన్సులు మంజూరు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మత్స్య సహకార సంఘాల సమన్వయ కమిటి సభ్యులు డాక్టర్ బొజ్జ నారాయణ, ముదిరాజ్ జేఏసి ఉమ్మడి జిల్లా కన్వీనర్ శివయ్యలు పేర్కొన్నారు. సోమవారం రోజు నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌లో అధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 6 నుంచి ప్రభుత్వం ప్రారంభించిన స్పెషల్ డ్రైవ్ రెండవ విడత కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి జిల్లాలో ఉన్న మత్స్యకారులకు సభ్య త్వం కల్పించాలని, కొత్త సొసైటిల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మస్కాపూర్, గోపాల్‌పేట్, పీచర గ్రామానికి చెందిన ముదిరాజ్‌లు సమ స్యలతో కూడిన వినతిపత్రాన్ని నిర్మల్ టిఆర్‌వో తోపాటు మత్స్యశాఖ ఏడికి వినతి పత్రాలు అందజేశామన్నారు. వివా దాస్ప దాలు లేనిచోట మత్స్య సహకార సంఘాల ఏర్పాటుతో పాటు ఆన్‌లైన్ పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారించకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు అనుగుణంగా కొత్త సొసైటిలతోపాటు గోదావరి నదిలో చేపలు పట్టేందుకు లైసెన్సులు మంజూరు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్‌లు బోండ్ల రమేష్, పంబాల శేఖర్, సంతోష్, గంగాధర్, మస్కాపూర్‌కు చెందిన పిట్టల భూమన్న, నరేంధర్, భీమేష్, పీచరకు చెందిన చిన్నయ్య, బొర్రన్న, తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో మీడియా పాత్ర కీలకం

*వాంకిడి,ప్రభాతవార్త :*
సమాజంలో మీడియా పాత్ర కీలకమని వాంకిడి సర్పంచ్ బండే తుకారాం అన్నారు. వాంకిడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్త 2023 క్యాలెండర్‌ను పాత్రికేయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయని అన్నారు. ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమని, వార్త దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పవన్‌సాయి, టీయూడబ్ల్యూజేహెచ్ 143 గౌరవ అధ్యక్షుడు రవీందర్‌చారి, మండల అధ్యక్షుడు ఉప్రె దిలిప్ ప్రధాన కార్యదర్శి రోహిత్ పాషా, ప్రచార కార్యదర్శి మీనేష్,కారోబార్ శంకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.



# అఖిలపక్షాల పిలుపు మేరకు వాంకిడి బంద్

*వాంకిడి,ప్రభాతవార్త :*
వాంకిడి మండల కేంద్రంలో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా  మండల కేంద్రంలో నిర్మిస్తున్న వియూపి నిర్మాణ ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మించాలని డిమాండ్ చేస్తూ బుధశారం మండల కేందర్రంలో బంద్ పాటించాలని అఖిలపక్షం పిలుపునిచ్చారు. జాతీయ రహదారి నిర్మాణ సంస్థ డిబిఎల్ తీరును నిరసనగా ఈ బంద్ పాటిస్తున్నట్లు తెలిపారు. బుధవారం జాతీయ రహదారి సంస్థ పీడి రవీందర్ ప్రస్తుతం ఒక ప్రజా ప్రతినిధికి ఉపయోగ పడేవిధంగా నిర్మాణం జరుగున్న పనులని చూడడానికి వస్తున్నారని, అట్టి పనులను నిలుపుదల చేసే చౌపన్ గూడ రోడ్డుకు అండర్‌పాస్ బ్రిడ్జిని నిర్మించారని, అట్టి పనులను నిలుపుదల చేసి చౌపన్‌గూడ రోడ్డుకు అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని లేని పక్షంలో ఈ ఆందోళన కొనసాగుతుందని అన్నారు. అవసరమైనే డిజైన్ మార్పు చేసి అయిన చౌపంగూడ రోడ్‌పై అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. దీనికి మండల కేంద్రానికి చెందిన వ్యాపారులు సంస్థలు సహకరించాలని కోరారు



# నిర్మల్ వార్త

# ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఆర్థిక సహాయం


*రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:*



రామకృష్ణాపూర్ పట్టణంలోని బీజోన్ కి చెందిన ఆటో డ్రైవర్ అలుగునూరు లింగమూర్తి యొక్క భార్య అయిన అలుగునూరి ఉమాదేవి వయస్సు 33సం॥లు కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ కాలేయం పూర్తిగా చెడిపోయి క్రిటికల్ స్టేజ్‌లో ఉంది. వీరికి ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ఉన్నారు. ఆరు నెలల క్రితం భార్య వైద్యం కోసం లింగమూర్తి తన వద్ద ఉన్న ఇల్లు, పొలం మొత్తం అమ్మి ఆమెకు ఇంకోక అత్యవసరమైన ఆపరేషన్ చేయవలసి ఉంది, దిని కోసం 4,00,000 రూపాయాలు అవసరము. అయితే తన భార్యకు వైద్యం అందించుటకు అయ్యేఖర్చు భరించే స్థితిలో లేని లింగమూర్తి పరిస్థితి చూసి చలించిన ఆత్మీయ చారిటముల్ ట్రస్ట్ సభ్యులు మానవతా హృదయంతో లింగమూర్తి భార్య వైద్య ఖర్చుల కోసం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేవారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు ఎస్ మహెందర్, ప్రధాన కార్యదర్శి బి.సంపత్, ఉపాధ్యక్షులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏండ్లలోపు పిల్లలను బాల కార్మికులుగా మార్చవద్దు

*నిర్మల్, ప్రభాతవార్త :*




18 ఏండ్లలోపు పిల్లలను బాల కార్మికులుగా మార్చి పనులను చేయించవద్దని బాలల సంక్షేమ సమితి సభ్యులు స్వదేశ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటుచేసిన సమావే శంలో ఆయన మాట్లాడారు. జనవరి 23 నుంచి ఆపరేషన్ స్మైల్ టీమ్ రెస్క్యూ నిర్వహిస్తున్న సమయంలో ప్రకాశం జిల్లా ఆంద్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 6వ తరగతి బాలుడు, నిర్మల్‌లోని బాగులవాడ సమీపంలో భవన నిర్మాణ పనులలో ఉండటాన్ని గమనించిన పోలీసు అధికారులు బాలల సంరక్షణ పథకం సిబ్బంది కలిసి బాస రక్షభవన్‌కు తరలించి చైల్డ్ వెల్ఫేర్ కమిటి వద్ద విచారణ చేపట్టి సెలవుల అనంతరం బడికి వెళ్లకుండా పనులు చేస్తున్నాడని పాఠశాల నుంచి వివరాలు తెలుసుకున్నామన్నారు. 18 ఏండ్లలోపు పిల్లలను ప్రమాదకరమైన దాబా, వైన్స్, రెస్టారెంట్, వర్క్‌షాపు, వెల్డింగ్, హోటల్స్‌లో, భవన నిర్మాణరంగ పనుల్లో పెట్టుకుంటే అధికారులు బాలకార్మిక నిషేద చట్టం 1986 కింద కేసు నమోదు చేస్తారన్నారు. బాలల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని సహకరించాలని యజమానులను కోరారు. ఈ సమావేశంలో సభ్యులు సైమన్ సుందర్,సోని, సోషల్ వర్కర్ నరేంధర్ పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో అభియాన్ మానిటరింగ్ కమిటి సమావేశం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
గాంధీభవన్‌లో ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన హాత్ సే హాత్ జోడో అభియాన్ తొలి సమావేశంను సోమవారం నిర్వహించారు. అనంతరం మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమానికి సంబంధించిన బ్రౌచర్, డోర్‌స్టిక్కర్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై చార్జిషీట్, దేశ ప్రజలకు రాహుల్ గాంధీ రాసిన లేఖను విడుల చేశారు. ఈనెల 26 నుంచి హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఫిబ్రవరి 6న రాష్ట్రస్థాయిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, టిపిసిసి సీనియర్‌వైస్ ప్రసిడెంట్ నిరంజన్ రెడ్డి, వైస్ ప్రసిడెంట్ మదన్ మోహన్‌రావు, వైస్ ప్రసిడెంట్ జగదీశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శులు కైలాస్‌కుమార్, ఫక్రుద్దిన్, టిపిసిసి ఎస్టీసెల్ వైస్ ప్రసిడెంట్ భరత్ చౌహాన్, పాల్వాయి స్రవంతిలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం దిశగా ప్రత్యేక చర్యలు



ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారం దిశగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో దరఖాస్తుదారుల నుండి అర్జీలు స్వీకరించారు. పెంచికల్‌పేట మండలం ధర్మపెల్లికి చెందిన జగ్గేటి శ్రీనివాస్ తన కొనుగోలు చేసిన భూమి ఆన్లైన్‌లో నమోదు చేయలేదని దీని ద్వారా రైతుబంధు కోల్పోవాల్సి వస్తుందని వెంటనే దరణిలో నమోదు చేసి కొత్త పట్టాపాస్‌బుక్ మంజూరు చేయాలని కోరారు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన రైసాబేగం తనకు వార్డు నెంబర్ 14లో సర్వే నెంబర్ 46లో సర్వే నెంబర్ 86/ఆ లో మూడు ఎకరాల భూమి ఉందని కొంత మంది దానికి ఆక్రమించే చేస్తున్నారని తన భూమి ప్రదర్శన కల్పించాలని కోరారు. అదే విధంగా జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన పలువు ఆయా సమస్యలపై కలెక్టర్‌కు అర్జీలను అందించారు. ప్రజా వాణిలో అందిన ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

దహెగాం,ప్రభాతవార్త :



గ్రామంలోని యువకులు అందరూ ఎలాంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా ఉండాలని కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు అన్నారు. మండలంలోని దిగడ గ్రామంలోని 35 మంది భక్తులు , వృద్ధులకు దుప్పట్లు ,10కుటుంబాలకు రెండు క్వింటాళ్ల బియ్యం యువకులకు వాలీబాల్ కిట్‌లను పంపిణి చేశారు. గ్రామంలోని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు లోనవకుండా ఉండాలని, ఉన్నత చదువులు చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అటవీ జంతవులను చంపడానికి విద్యుత్ తీగలను ఎవరు కూడా అమర్చవద్దని, విద్యుత్ తీగలు అమర్చడం ద్వారా జంతువులకు కాకుండా, మనుషులకు కూడా హాని జరుగుతుంది అని అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పీడియాక్టు కింద కేసు నమోదు చేస్తామన్నారు. గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోని దహెగాం ఎస్ఐ సనత్‌కుమార్, పోలీసు సిబ్బంది, గ్రామ ఉప సర్పంచ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం 47 మందికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు, 2.50 లక్షల సీఎం రిలీఫ్‌పండ్ చెక్కులను లబ్దిదారులకు జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో పుట్టిన బిడ్డ నుండి పండు ముసలి వరకు అందరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని అంతేగాకుండా రైతు చనిపోతే రైతుభీమా చెల్లిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కంటి సమస్యలు లేకుండా ఉండడం కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ఉచితంగా కంటి పరీక్షలు అద్దాలు అందిస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మర్చిపోకూడదని అన్నారు. అనంతరం సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డోకె రోజా రమణి, జడ్పిటిసి పంద్రం పుష్పలత, రైతు బందు సమితి జిల్లా అధ్యక్షుడు కోంద్ర జగ్గాఔడ్, కోఆప్షన్ సభ్యులు బషరత్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మనన ఓం ప్రకాష్, తహసీల్దారన శ్రీపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సకారాం, సహకార సంఘం మాజీ చైర్మన్ డోకె వెంకన్న, సర్పంచ్ శారద, ఎంపిటిసి శ్రీనివాస్, ఉప సర్పంచ్ అడ్డురి రాజేష్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నరేందర్‌గౌడ్, సర్పంచ్ హన్మంతు, బీఆర్ఎస్ నాయకులు, వడ్డెపల్లి శ్రీనివాస్, మల్లేష్, అనంతరావు, వెంకటి, అశోక్, తిరుపతి,గౌడ్, పురుషోత్తం, వెంకటి, కేశవ్ పాల్గొన్నారు.

## ఆడపిల్లలను బతకనిద్దాం... బతుకునిద్దాం...

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



ఆడపిల్లలను బతకనివ్వాలని వారికి బతుకుని ఇవ్వాలని ప్రతి ఆడపిల్లలను చదివించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన భేటి బచావో బేటి పడావో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను పెంచాలని అన్నారు. ఇప్పటికే సమాజంలో ఆడ మగ అనే బేధాలు తగ్గాయని, ఇది పూర్తిగా రూపుమాపాల్సి న అవసరం ఉందన్నారు. సమాజంలోని కొన్ని వర్గాల్లో ఆడపిల్లల చదువుకు ప్రాముఖ్యత ఇవ్వడం లేదని ఈ ఆలోచన మార్చుకోవాలని సూచించారు. దీనికోసం ప్రజల్లో ఆడపిల్లల చదువుకున్న ప్రాముఖ్యతను వివరించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని సావిత్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం పోరాటం

**- టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్**

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిస్కారం కోసం దశల వారిగా టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యర్శులు అబ్దుల్ రహమాన్, ఎస్.సంపత్ కుమార్‌లు స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎం ఫంక్షన్‌హాల్‌లో టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం సరికాదని అన్నారు. దళిత జర్నలిస్టులకు దళిత బంధు, దళిత బంధు మారిగా వెనుకబడిన జర్నలిస్టులకు కూడా జర్నలిస్టు బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలైనా ఇండ్లు, ఇంటి స్థలాలు, హెల్త్‌కార్డులతో పాటు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(ఐజేయు)ఆధ్వర్యంలో ఫిబ్రవరి 13వ తేదీ నుండి దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయు)జిల్లా కోశాధికారి అడప సతీష్, జిల్లా అక్రిడేషన్ కమిటి మెంబర్ ప్రకాష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యాక్షుడు కృష్ణంరాజు. అబ్దుల్ జమీల్, నవీన్‌గౌడ్, టీయూడబ్ల్యూజే(ఐజేయు)ఎలక్ట్రానిక్ విభాగం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బిక్కాజి, రమేష్, సహాయ కార్యదర్శులు వినయ్‌కుమార్, అబ్దుల్ హన్నాన్, జిల్లా ప్రచార కార్యదర్శి నితీష్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు వారణాసి శ్రీనివాస్, రాదేశం, సయ్యద్ సోజర్; సోమయ్యా, రాందాస్, జిల్లా నాయకులు మేకల శ్రీనివాస్, షఫిఉల్ల బేగ్, సురేష్‌చారి, తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్

వార్త

## వార్త దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

వాంకిడి,ప్రభాతవార్త :



వాంకిడి మండల కేంద్రంలో వార్త దినపత్రిక నూతన క్యాలెండర్‌ను సీఐ శ్రీనివాస్, ఎస్ఐ.సాగర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియ జేయడంలో వార్త పత్రిక ముందుందని కొనియాడారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయని అన్నారు. ప్రజల సమస్యలు వెలికితీస్తూ నిజాయితిగా నిర్భయంగా వార్తలను ప్రచురించే సామర్థ్యం ఉన్న పత్రిక వార్త దినపత్రిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 మండల అధ్యక్షుడు ఉప్రే దిలిప్, ప్రధాన కార్యదర్శి రోహిత్ పాషా, ప్రచార కార్యదర్శి మీనేష్ పాల్గొన్నారు.

## జంగులింగు దీక్షలు ఎంతో గొప్పవి

**- జడ్పీచైర్‌పర్సన్ కోవలక్ష్మి**

జైనూర్,ప్రభాతవార్త :



ఆదివాసులు చేపట్టే జంగులింగు దీక్షలు ఎంతో పవిత్రమని జడ్పీచైర్‌పర్స న్ కోవలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని జంగాం జంగులింగు ఆలయానికి చేరుకుని అక్కడ జంగులింగు దీక్షను విరమించారు. ఈ సందర్భంగా జడ్పీచైర్‌పర్స న్ మాట్లాడుతూ పుస్యమాసంలో ఆదివాసులు ఎంతో భక్తి శ్రద్ధలతోజరుపుకుంటారని, జంగులింగు దీక్షలు చేపట్టి ఆదివాసులు నెల రోజుల పాటు నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో దీక్షలు చేపడుతారన్నారు. ప్రతీ ఒక్కరు అధ్యాత్మీక మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. దీక్షల అనంతరం సైతం దీక్షలో ఉండి భక్తి మార్గంలో ఉన్నట్లు మారిగానే దీక్షల విరమణ అనంతరం కూడా అలాగే మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, జడ్పీచైర్‌పర్స న్ కోవలక్ష్మి తనయుడు కోవ సాయి, సర్పంచ్‌లు శ్యామ్‌రావు, నాయకులు పూసం మారు, భక్తులు ఉన్నారు.

## కంటి వెలుగు పారదర్శకంగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

జైనూర్,ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. కంటి వెలుగు నిర్వహణ తీరు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిరుపేదల కంటి సమస్యలు పరిష్కరించేందుకు కంటి వెలుగు ఎంతో దోహదపడుతుందని అన్నారు. వైద్యాధికారులు కార్యక్రమాన్ని పగడ్బందీగా చేపట్టాలని, ప్రజలకు అసౌకర్యంగా ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈసందర్భంలో వైద్యుడు జితేందర్‌రెడ్డి, హెచ్ఎస్ రమేష్, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సుపరిపాలన

**-మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ**

నస్పూర్, ప్రభాతవార్త: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో సోమవారం మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఐదవ వార్డులోని హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే సుపరిపాలన సాధ్యమని, దేశాన్ని సమైక్యంగా ఉంచాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేపట్టారని తెలిపారు.



ఆయనకు మద్దతుగా హాత్ సే హాత్ జోడో అనే నినాదంతో ప్రజలకు చేరువవుతున్నట్లు అన్నారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం తెలంగాణలో దోపిడి వ్యవస్థ పెరిగిపోయిందని, సమైక్య పాలనలో కంటే తెలంగాణ రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెరిగాయాని కొక్కిరాల సురేఖ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సురిమిల్ల వేణు, కౌన్సిలర్లు సుమతి, సంధ్య లావణ్య, రజిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, జిల్లా జనరల్ సెక్రటరీ భూపతి శ్రీనివాస్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఖలీద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెంట రజిత, జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ ఆడెపు శ్యామల, పట్టణ జనరల్ సెక్రటరీ తిరుపతి, పట్టణ ఓబీసీ అధ్యక్షుడు రాజన్న, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు షకీన్, నాయకులు వనపర్తి రాజేష్, నరిగే నరేష్, హతిరం, పుట్ట యశోద, కలవేని శ్యామ్, భీమ్ రవి, కురిమిల్ల మహేష్, శ్రీను, రమేష్, సింగరేణి రిటైర్డు కార్మికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

## దీక్షను విరమించిన నాల్గొవ తరగతి దినసరి ఉద్యోగులు

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ముందు గత 77 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ 4వ తరగతి దినసరి ఉద్యోగుల రిలే నిరాహార దీక్షను సోమవారం జడ్పీ ఛైర్మన్ జనార్ధన్ రాథోడ్ నిమ్మ రసం తాగించి దీక్షను విరమింపజ చేయించడం జరిగింది. ఈసందర్భంగా జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ 4వ తరగతి దినసరి ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈకార్యక్రమంలో ఐటీడీఏ డీడీ దిలీప్‌కుమార్, నాయకులు మరసుకోల తిరుపతి, నాయకురాలు సుమన్‌బాయి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆర్ఎస్ శంకర్, సెక్రటరీ రాజన్న, అధ్యక్షుడు నజీర్ పాల్గొన్నారు.

## బెల్లంపల్లి జామా మసీదు నూతన అధ్యక్షులు అఫ్సర్‌కు సన్మానం

బెల్లంపల్లి, ప్రభాతవార్త:



బెల్లంపల్లి జామా మసీదు అధ్యక్షులుగా అఫ్సర్ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికలలో వారు గెలుపొందారు. నూతనంగా ఎన్నికయిన అఫ్సర్‌ని పట్టణ బిఆర్ఎస్ మైనారిటీ సెల్, ముస్లిం సోదరుల తరుపున సోమవారం ఘనంగా శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అఫ్సర్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో నన్ను గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎల్లవేళలా జామా మసీదు అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షులు ఎండీ ఎజాజ్, మున్సిపల్ కౌన్సిలర్ అఫ్సర్, కో ఆప్షన్ సభ్యులు వాజీద్,, సాజీద్, వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు ఎండీ ఖలీల్, టౌన్ జనరల్ సెక్రటరీ కలీం బైగ్, అన్వర్, అలీ, ఖదీర్, ఖలాల్, హనీఫ్, ఉల్పత్, వాజీద్, సలీం, రవుఫ్ అఫ్జల్ బాబా, పాదిక్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ జయంతిని దేశ్‌ప్రేమ్ దివాస్‌గా ప్రకటించాలి

**-ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి అల్లి సాగర్ యాదవ్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త:



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని పురస్కరించుకొని ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి అల్లి సాగర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి అల్లి సాగర్ మాట్లాడుతూ 1897 జనవరి 23, ఒడిస్సా రాష్ట్రంలోని కటక్ పట్టణం జానకీనాథ్ బోస్, ప్రభావతి దేవి దంపతులకు జన్మించాడని అన్నారు. గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్యసాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావించి ఆ అభిప్రాయంతోనే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ అనే రాజకీయ వామ పక్ష పార్టీలను స్థాపించి, ఉద్యమమే ఊపిరిగా స్వాతంత్ర్యం కోసం పనిచేశాడన్నారు.1939లో రెండవ ప్రపంచ యుద్ధంలో ఆంగ్లేయును దెబ్బ తీయటానికి దీన్ని ఒక సువర్ణవకాశంగా బోసు భావించి యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయులపై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ, జపాన్ దేశాలలో పర్యటించి, జపాను సమాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశారన్నారు. 1945 ఆగస్టు 18లో తైవాన్లో జరిగిన విమాన ప్రమాదంలో బోసు మరణించాడనే అనుమానాలు మాత్రమే వున్నాయని, వర్తులు లేని ఏకైక వ్యక్తి శుభాష్ చంద్రబోస్ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్, రాకేష్, శ్రవణ్, రాజు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:



రామకృష్ణాపూర్ సుభాష్‌నగర్‌లో సోమవారం రోజున సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని 1985లో స్థాపించబడి శాంతి యూత్ అసోసియేషన్‌గా ఏర్పాడి అప్పుడున్నటువంటి కాలనీ వాసుల సహకారంతో నేటికి సుభాష్ చంద్రబోస్ జయంతిని తప్పకుండా ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.

## వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

జన్నారం, ప్రభాతవార్త:



ఆర్యవైశ్యల ఆరాధ్య దైవమైన వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా స్థానిక మేధర వాడలో ఉన్న ఆంజనేస్వామి మహాలక్ష్మీ దేవాలయంలో వాసవి అమ్మవారికి పురోహితులు వేద మంత్రాలు చదువుతూ అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పూజ, అభిషేకం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జక్కు సత్తయ్య, మల్యాల బాబు, గుండ సుధాకర్, గుండ లచ్చన్న, కె.లచ్చన్న, సర్పంచ్ భూమేష్, గోపి, కిరణ్, మహిళలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం వినియోగించుకోండి

**-మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమానినన ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని ఇటిక్యాల 1వ వార్డులో మూడు రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించమని ఇందులో 400 మంది కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. రేపటి నుండి రెండవ వార్డులో కంటి వెలుగు కార్యక్రమం ఉంటుందని కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మున్సిపల్ కౌన్సిలర్ సురేష్ నాయక్, మున్సిపల్ కమీషనర్ ఆకుల వేంకటేష్, మేనేజర్ శ్రీహరి, రాజశేఖర్, నాయకులు దొంత నర్సయ్య, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బొగ్గు నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి

**శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త: బొగ్గు నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి తెలిపారు. సోమవారం ఏరియాలో బొగ్గు నాణ్యత వారోత్స వాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, సందేశాత్మక నినాదం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి సంస్థ నాణ్యత విషయంలో తగు జాగ్రత్తలు, చర్యలు తీసుకుంటుందని, నాణ్యమైన బొగ్గును రవాణా చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జియం త్యాగరాజు, డిజియం (పర్సనల్) అరవిందరావు, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్కే-5 గని మేనేజర్ అబ్దుల్ ఖాధీర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండి

నస్పూర్, ప్రభాతవార్త: నస్పూర్ మున్సిపాలిటీకి సింగరేణి సంస్థ ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమీషనర్ రమేష్ తెలిపారు. సోమవారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్‌కు సింగరేణి సంస్థ చెల్లించాల్సిన ఆస్తి పన్ను వివరాలను తెలిపి వాటిని చెల్లించాలని కోరారు. గతంలో సంస్థ ప్రతి సంవత్సరం 50లక్షల రూపాయలు చెల్లించేదని ప్రస్తుతం జరిపిన సర్వేలో ఆస్తి పన్ను మూడు కోట్ల 71లక్షలు సంవతసరానికి వచ్చిందని వెంటనే చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# నాగోబా జాతరలో పోటెత్తిన భక్తులు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:
రాష్ట్ర పండుగగా పేరు పొందిన, ఆదివాసీ ఆరాధ్యదైవంగా కొలిచే కేస్లాపూర్ నాగోబా జాతర మూడో రోజు సోమవారం భక్తులతో కిటకిటలాడింది. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో కేస్లాపూర్ జన సంద్రాన్ని తలపించింది.



### పెర్సాపేన్, భాన్ పేన్ దేవతలకు ప్రత్యేక పూజలు..

మెస్రం వంశీయులు ఆధ్వర్యంలో



నాగోబా ఆలయం వెనుక బాన్‌దేవత, పెర్సా పేన్ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తగా బేటింగ్ (పరిచయం) అయిన కోడళ్ల మర్రిచెట్టు వద్ద పురాతన కోనేరు నుంచి నీటిని తీసుకొచ్చి మట్టిగోలలను తయారు చేసి భాన్ దేవతలను పూజించారు. అనంతరం ఆదివాసీ గిరిజనులు సంప్రాదాయ వాయిద్యాలు డోల్, పెప్రే, సన్నాయి. కాలికోమ్ వాయిస్తూ మెస్రం వంశీయులు పీఠాధిపతి మెస్రం పటేళ్ల వెంకట్‌రావ్, చిన్న పటేల్, బాదిరావ్ పటేల్ ఆధ్వర్యంలో కటోడ హనుమంతు రావ్, మెస్రం కోసేరావులు పెర్సా పేర్ (పెద్దదేవుడు)కు వారి సంప్రదాయ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యాలు సమర్పించి సహపంక్తి భోజనాలు చేశారు.

### ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన...

కేస్లాపూర్ నాగోబా జాతరలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ సహకారంతో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు రక్తీహినత, కంటి వెలుగు అంశాలపైన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇందులో చాకటి రవి, శంకర్ రాథోడ్, మెస్రం మురళీ, నగేష్, వెంకట్రావు, ఆత్రం గోవింద్‌రావు పాల్గొన్నారు.

### జాతరలో గట్టి పోలీసు బందోబస్తు..

నాగోబా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

### ప్రభుత్వ స్టాళ్లు ఏర్పాటు...

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు జాతరలో వివిధ ప్రభుత్వం శాఖల అధికారులు స్టాళ్ల ఏర్పాటు చేశారు. ఎటు చూసిన జనం రంగురంగుల రాట్నాలు, నలుదిక్కులు వెలసిన ఘుమ ఘుమలాడే తీను బండరాలు జాతర ప్రత్యేకమైన మిఠాయిలు అతివలకు ఆకట్టుకుంటున్న అభర ణాలు చిన్నారులు ఆట బొమ్మల దుకాణాలలో భక్తులకు ఆకట్టుకుంటుంది.

### ఆర్టీసీ ప్రత్యేక బస్సులు...

భక్తుల సౌకర్యార్థం కోసం టీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను నడుపు తున్నామని ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని పేర్కొన్నారు.

### నేడు మంత్రుల రాక...

మంగళవారం కేస్లాపూర్ నాగోబా జాతర దర్బార్‌కు గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, దండే, విఠల్, ఎమ్మెల్యే రేఖానాయక్ రానున్నారు. ఇందు కోసం ప్రభుత్వ యంత్రాంగం భారీ ఏర్పాట్లను చేశారు.

# ఆదిలాబాద్ వార్త

## కుప్టిఘాట్ వద్ద లారీ బోల్తా

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని కుప్టిఘాట్ వద్ద లారీ బోల్తా పడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉననఅనయి. ఆగ్రా నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న పాల పౌడర్ బస్తాల లారీ కుప్టిఘాట్ బోల్తా పడింది. డ్రైవర్ కుల్దీప్, క్లీనర్ సోనులకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించారు. 108 సిబ్బంది గాయాలైన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు నేరడిగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి

నేరడిగొండ, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆదేశాల మేరకు పీవీటీజీ కులాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి మితా జోషిని ఆదిలాబాద్‌జిల్లా స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు. ఈమేరకు మండలంలోని లకంపూర్ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సోమవారం ప్రత్యేక అధికారి సందర్శించారు. ఈసందర్భంగా మితా జోషి మాట్లాడారు. పీవీటీజే కులాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం తనను నియమించిందని తెలిపారు. అంతేకాకుండా ఆడపిల్లలు బాగా చదువుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సేవలు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



అత్యవసర సమయంలో, విపత్కర పరిస్థితుల్లో ర్యాపిడ్ యాక్షన్‌పోర్స్ సేవలు అందిస్తుందని ఉట్నూర్ సీఐ సైదారావు అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాటు అంబేద్కర్ చౌక్ వద్ద ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్ బెటాలియన్ అధికారులు, పోలీసులు కమ్యూనిటీ పోలిసింగ్, మాక్ కంట్రోల్ పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆర్ఎఫ్ఏ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీశాంత్, బీక్రమ్, ఎస్సై సునీల్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్, ప్రభాతవార్త:
మండల కేంద్రంలో నివసిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెడమ బొజ్జు ఇల్లు రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురైన విషయం తెలిసి ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ సోమవారం బొజ్జును పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మండల ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, మండల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## అంధత్వ రహిత తెలంగాణ రాష్ట్ర లక్ష్యంగా కంటి వెలుగు

### - ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్

ఉట్నూర్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో అంధత్వ రహిత రాష్ట్రంగా నిలిపేందుకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ అన్నారు. సోమవారం ఉట్నూర్ గ్రామ పంచాయతీలో, శ్యామ్‌పూర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంపులను పరిశీలించారు. ఆమె వెంట మండల ఎంపీపీ పంద్రా జైవంతు రావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నాగోబాను దర్శించుకున్న టీఎన్‌జీఓస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఆదివాసుల ఆరాధ్య దైవం మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో కొలువు దీరిన నాగోబాను టీఎన్‌జీఓస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అజ్మీరా శ్యాంనాయక్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయంలో నాగోబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనను మెస్రం వంశీయులు శాలువాతో సత్కరించి నాగోబా చిత్రపటాన్ని బహూకరించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దోంగ్రే మారుతి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ అంజద్, ఎంపీటీసీ కోవ రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ కనక హనుమంతు, ఏమైకుంట సర్పంచ్ జాదవ్ లఖన్, మాజీ సర్పంచ్ కోరెంగ సుంకటరావు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని కుమలాపూర్ గ్రామానికి చెందిన ప్రదాన్ సాయినాథ్ ఇటీవల కాలంలో మరణించారు. ఈవిషయం తెలుసుకున్న గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన కమ్మరి లచ్చన్న కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. వారిని కలిసి అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకొని అతనికి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. వారి రెండు కుటుంబాల ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని వారికి తనవంతుగా ఆర్థిక సాయం చేశారు. అదే గ్రామమైన రాగి జ్ఞానేశ్వర్ అనారోగ్యంతో ఇంట్లో ఉన్న విషయం తెలిసి అతని ఇంటికి వెళ్లి కలిసి తొందరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఆయన వెంట మండల అధ్యక్షులు బోనగిరి స్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యాల దేవన్న, రవి, గజానన్, ఉత్తమ్, రమకాంత్, సంతోష్, రాంచందర్, సాయి, కిరణ్, అశోక్, కౌశిక పాల్గొన్నారు.

## కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగును అమలు చేస్తోంది. గత మూడు రోజుల కిందట కంటి వెలుగు శిబిరాలు ప్రారంభమయ్యాయి. పట్టణంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా శిబిరానికి హాజరైన వారితో మాట్లాడి వారికి అందుతున్న సేవల పట్ల ఆరా తీశారు. అనంతరం కంటి పరీక్షల తీరును పరిశీలించి పలువురికి కళ్లజోళ్ళను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, శ్రీనివాస్, నాయకులు విష్ణు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**పెగడపల్లి - ప్రభాతవార్త :** అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కరీంనగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం గౌడ సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షల మంజూరు పత్రాన్ని సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వోరుగంటి రమణరావు, గ్రామ శాఖ అధ్యక్షులు మడిగల తిరుపతి, నాయకులు కిషన్ గౌడ్, లచ్చయ్య, భాస్కర్, నాగభూషణం తదితరులు ఉన్నారు.

# రాజన్నను దర్శించుకున్న మాజీ డీజీపీ దినేష్‌రెడ్డి



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ దినేష్‌రెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం నాగిరెడ్డి మండపంలో మాజీ డీజీపీ దినేష్‌రెడ్డికి ఏఈవో ప్రతాప నవీన్ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదంతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. వారివెంట స్థానిక డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ వెంకటేష్, ఎస్ఐ వెంకట్రాజం ఉన్నారు.

# జీవన విధానంలో ఎప్పటికప్పుడు మార్పు దిశగా ప్రయాణించాలి

## - డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతీ ఒక్క పోలీసు క్రమశిక్షణ అలవరుచుకొని, జీవన విధానంలో ఎప్పటికప్పుడు మార్పు దిశగా ప్రయాణించాలని డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ సూచించారు. రామగుండం కమీషనరేట్ ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బందికి నిర్వహించిన మోబైలేజేషన్ శిక్షణ ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ హాజరై, ముందుగా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 23 వరకు మోబైలేజేషన్ శిక్షణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణకు అందరూ ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్మ్స్ డ్రిల్ చూసుకోవాలని, సిబ్బంది ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. ఎవరూ కూడా పనిష్మెంట్‌లకు అవకాశం ఇవ్వరాదని, ఎవరి డ్యూటీలు వారు చక్కగా క్రమశిక్షణతో నిర్వహించాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ అలవరుచుకొని, సమాజంలో పోలీసులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఎఆర్ ఎసిపి సుందర్ రావు, మల్లికార్జున్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మధూకర్, శ్రీధర్, విష్ణు ప్రసాద్, ఆర్ఎస్ఐలు రాజేష్, ప్రవీణ్, అనిల్, విశ్వజా, శ్రావణి, అమీదాబేగం, ఎఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను ప్రజావాణి వెబ్‌పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందని, జిల్లా అధికారులు తమ శాఖకు వచ్చిన అర్జీలను మరొక మారు పరిశీలన చేసి, అర్జీలను పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని, అలాగే వెబ్ పోర్టల్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. మొత్తం 83 దరఖాస్తులు రాగా, రెవెన్యూ సంబంధిత 62, ఇతర శాఖలకు సంబంధించినవి 21 దరఖాస్తులున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎ.ప్రసాద్, తదితరులున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## - జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 42 ఫిర్యాదులు,వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్స్ బిఎస్ లత,మంద మకరంద్, ఆర్డీవోలు మాధురి, వినోద్‌కుమార్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఉద్యోగులకు కంటి పరీక్షలు

## - ఉద్యోగస్తులందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

## - జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో పని చేస్తున్న ఉద్యోగుల సౌకర్యార్థం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజుల పాటు కంటి వెలుగు క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు. సోమవారం నిర్వహించి కంటి వెలుగు క్యాంప్‌లో ఆర్అండ్‌బి, రూరల్ డెవలప్‌మెంట్, ఎస్సీ కార్పొరేషన్, స్కూల్ ఎడ్యుకేషన్, ఆడిట్ విభాగం, సర్వే, ల్యాండ్ రికార్డ్స్, ట్రెజరీ శాఖ ఉద్యోగులకు ముందుగా షుగర్, బిపి పరీక్షలతోపాటు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేశారు. కలెక్టరేట్‌లో నిర్వహించి కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి



డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎ.ప్రసాద్, నోడల్ అధికారి డాక్టర్ మహేందర్, వైద్య అధికారి డాక్టర్ మమత, ఆప్టోమెట్రిస్ట్ సిహెచ్.వంశీ క్రిష్ణ, వైద్య శాఖ సిబ్బంది తదితరులున్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## - జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** నూతన ఐడిఓసిలో మన ఊరు-మన బడి కన్వర్జెన్సీ జూమ్ కార్యక్రమంలో భాగంగా స్కూల్,మన ఊరు-మన బడి డబుల్ బెడ్ రూమ్‌లు వెరిఫికేషన్ రిపబ్లిక్ డే ఫిల్లాలోని పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను అడిగి తెలుసుకున్నారు.కంటి వెలుగు కార్యక్రమాన్ని కంటి వెలుగు సెంటర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ జి.రవి,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ మంద మకరంద్,అదనపు కలెక్టర్ బిఎస్ లత,ఆర్డీవోలు,కలెక్టరేట్ సూపరింటెండెంట్స్ సిబ్బంది,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని కలిసిన


# రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారిని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ కలిశారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి ఇటీవల బాధ్యతలు స్వీకరించగా, సోమవారం హైదరాబాద్‌లో ఆమె కార్యాలయంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా అందించి సన్మానించి, అభినందనలు తెలియజేశారు.



# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - ఎలిగేడు వైద్యాధికారి నిస్సిక్రిస్టినా



**ఎలిగేడు,ప్రభాతవార్త :** కంటి సమస్యలతో బాధపడే వారి కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో తమకున్న కంటి సమస్యలను చూపించుకోవాలని ఎలిగేడు వైద్యాధికారి నిస్సి క్రిస్టినా అన్నారు.కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ పురుషోత్తం పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం ఎలిగేడు గ్రామపంచాయితీ ఆవరణంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో 150 మందికి కంటి పరీక్షలు చేసి 23 మందికి కంటి అద్దాలను అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంటి వెలుగు క్యాంప్ డాక్టర్ స్వప్న, డాటా ఎంట్రీ ఆపరేటర్ మానస,అఖిల,ఎఎన్ఎం లు శిరీష, అమృత, ఆశాలు, సరోజన, పద్మ, స్వప్న, విజయ, సిఏలు రాజేశ్వరి, కౌసల్య, మమత పాల్గొన్నారు.